


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


'అన్నదాత'కు కేంద్రం గండి




సంపుటి : 14 | సంచిక :84 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 24-03-2026 | పేజీలు :12 | వెల :03/-


## పూర్ణ కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన సీఎం చంద్రబాబు



అమరావతి, మార్చి23: సీనియర్ రిపోర్టర్ పూర్ణచందర్ రావు అకాల మరణం పట్ల ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇటీవల అనారోగ్యంతో కన్నుమూసిన పూర్ణచందర్ రావు నివాసానికి వెళ్లిన ముఖ్యమంత్రి.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భంగా పూర్ణచందర్ రావు చిత్రపటానికి నివాళులర్పించారు సీఎం చంద్రబాబు. అనంతరం పూర్ణ కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఈ కష్ట సమయంలో అధైర్య పడవద్దని, ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని ఆయన భరోసానిచ్చారు. సీఎం మాట్లాడుతూ.. 'పూర్ణచందర్ రావు లేని లోటు తీర్చ లేనిది, ఓ మంచి జర్నలిస్టును, అత్యంత ఆత్మీయుడిని కోల్పోయాను. ఆయనకు పనిపట్ల ఉన్న నిబద్ధత అందరికీ ఆదర్శం. జర్నలిజం రంగంలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న పూర్ణచందర్ రావు మృతి వ్యక్తిగతంగా నాకు తీరని లోటు. ఆయన కుటుంబాన్ని ఆదుకునే బాధ్యత మాది' అని అన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాతో ఎలాంటి చర్చలు జరపడం లేదు: ఇరాన్



టెహ్రాన్: ఇరాన్‌తో రెండు రోజులుగా జరుగుతున్న చర్చలు ఫలప్రదంగా సాగుతున్నాయని, దీంతో ఇరాన్ ఇంధన మౌలిక సదుపాయాలు, విద్యుత్ కేంద్రాలపై దాడులను ఐదు రోజులు వాయిదా వేయాలని తన బలగాలను ఆదేశించానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై టెహ్రాన్ స్పందించింది. అమెరికాతో ఎలాంటి చర్చలు జరపడం లేదని స్పష్టం చేసింది. తమ ఇంధన సంస్థలపై ఎలాంటి దాడులు చేసినా శత్రువుల ఇంధన వనరులపై దాడి చేస్తామని టెహ్రాన్ గట్టి హెచ్చరిక చేసినట్టు తెలిపింది. దీంతో ఇరాన్ ప్రతీకార చర్యలకు పాల్పడుతుందనే భయంతోనే ట్రంప్ వెనక్కి తగ్గారని ప్రభుత్వ మీడియా పేర్కొంది. ట్రంప్ మాటలను పూర్తిగా నమ్మలేమని, దాడుల వాయిదా పేరుతో సమయం చూసి దాడి చేసేందుకు కుట్ర చేస్తున్నారని వ్యాఖ్యానించింది.యుద్ధ విరమణ అమెరికాకే పరిమితం.. ట్రంప్ యుద్ధ విరమణ ప్రకటనపై ఇజ్రాయెల్ సైతం స్పందించింది. యుద్ధ విరమణ అమెరికాకే పరిమితమని పేర్కొంది. తాము యుద్ధాన్ని విరమించలేదని తెలిపింది. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడుల నేపథ్యంలో హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. దీంతో ప్రపంచదేశాల్లో ఇంధన సంక్షోభ పరిస్థితి తలెత్తింది.

## తెలంగాణ కేబినెట్ ముందుకు 10 కీలక బిల్లులు



**హైదరాబాద్:** తెలంగాణ కేబినెట్ సమావేశం ముగిసింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కీలక అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది.అసెంబ్లీ కమిటీ హాల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో మొత్తం 10 కీలక అంశాలపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. సభలో ప్రవేశపెట్టాల్సిన మూడు ముఖ్య బిల్లులపై కేబినెట్ సభ్యులు సమగ్రంగా చర్చించారని వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గిగ్ వర్కర్ల సంక్షేమ బిల్లుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సమాచారం.

## రెండేళ్లు దాటినా నోచని హామీలు-సర్కార్‌పై హరీశ్ రావు



హైదరాబాద్, మార్చి23: తెలంగాణ శాసనసభ వేదికగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగుల దీన స్థితిని, అశోక్ నగర్‌లో జరిగిన లాఠీఛార్జీలను ప్రస్తావిస్తూ మహాకవి శ్రీశ్రీ రాసిన కవితను పేరడీ చేస్తూ చదివి వినిపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నమ్మి ఓటువేసిన యువత ఇప్పుడు రోడ్ల పాలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఐదు రోజుల పాటు దాడులను వాయిదా వేసిన అమెరికా



వాషింగ్టన్ : ఇరాన్ హెచ్చరికలతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఐదు రోజుల పాటు దాడులను వాయిదా వేశారు. ఇజ్రాయిల్ విద్యుత్ కేంద్రాలు, గల్ఫ్ ప్రాంతంలో అమెరికా సైనిక స్థావరాలకు విద్యుత్ సరఫరా చేసే కేంద్రాలపై దాడులు చేపడతామని ఇరాన్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. దీంతో ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, ఇతర ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేయనున్నట్లు అమెరికా సోమవారం ప్రకటించింది. ఇరాన్‌తో దౌత్య చర్చలు మంచిగా, ఫలవంతంగా జరిగాయని, దీంతో ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, ఇతర ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులను ఐదురోజుల పాటు వాయిదా వేయనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌తో చర్చలు ఈ వారం పాటు కొనసాగనున్నాయని ట్రంప్ తన సోషల్‌మీడియా 'ట్రూత్'లో పేర్కొన్నారు.

## కార్పొరేట్ చట్టాల బిల్లును ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ : సోమవారం లోక్‌సభలో కార్పొరేట్ చట్టాల (సవరణ) 2026 బిల్లును కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. సమగ్ర పరిశీలన కోసం ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జెపిసి)కి పంపాలన్న తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. ఈ బిల్లు పరిమిత బాధ్యత భాగస్వామ్య చట్టం 2008, కంపెనీల చట్టం 2013లకు మరిన్ని సవరణలను కోరుతోంది. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే 2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక ప్రతిపాదనలను వివరించే ఫైనాన్స్ బిల్లు 2026ను కూడా పరిశీలన కోసం ఆర్థికమంత్రి ప్రవేశపెట్టనున్నారు. కాగా, నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కార్పొరేట్ చట్టాల (సవరణ) బిల్లును ప్రవేశపెట్టడానిన కాంగ్రెస్ ఎంపి మనీష్ తివారీ వ్యతిరేకించారు.

## వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన అవసరం



వాట్సాప్ గవర్నెన్స్ సేవల వినియోగంపై ప్రజల్లో మరింత అవగాహన పెంచేలా కృషి చేయాలని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా సమీక్ష కమిటీ సమావేశం మంత్రి పొంగూరు నారాయణ అధ్యక్షతన జరిగింది. తొలుత గత సమావేశంలో చర్చించిన అంశాలపై చేపట్టిన చర్య లను కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి మంత్రికి వివరిం చారు. అజెండా అంశాలపై మంత్రి సమీక్షించారు. అయా లక్ష్యాల సత్వర సాధనకు అధికారులకు కార్యా చరణను ప్రకటించారు. అనం తరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నారాయణ మాట్లాడారు. సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ ద్వారా గత సీజనులో రైతులకు మద్దతు ధర కల్పిస్తూ ధాన్యం కొనుగోళ్లను విజయవం తంగా నిర్వహించడం జరిగిందన్నారు.

## దౌత్యం, చర్చల ద్వారా సమస్య పరిష్కరించుకోవాలి

**లోక్‌సభలో ప్రధాని మోడీ**



దౌత్యం, చర్చల ద్వారా సమస్య పరిష్కరించుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితిపై ప్రధాని మోడీ లోక్‌సభలో సోమవారం మాట్లాడారు. దౌత్యపరమైన అంశంలో భారత్ స్పష్టంగా ఉందని, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు ప్రయత్నిస్తోందని అన్నారు. యుద్ధం నుంచి ఉద్భవించే పరిస్థితులు చాలాకాలం ప్రభావం చూపుతాయని చెప్పారు. ఆ పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, ఐక్యంగా ఉండాలని ఆయన అన్నారు.

## ఎల్పీజీ నుంచి పీఎన్జీకి మారేలా యాక్షన్ ప్లాన్

**శ్రీకాకుళం-కాకినాడ పైప్ లైన్ పునరుద్ధరణకు చర్యలు**

**-ఆర్టీజీఎస్ సమీక్షలో అధికారులతో సీఎం చంద్రబాబు**



అమరావతి : ప్రస్తుతం ఎల్పీజీ గ్యాస్ సరఫరా సమస్యను ఎదుర్కోవడానికి ప్రత్యామ్నాయ ఇంధనాల వైపు మళ్లడమే సరైన పరిష్కారమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దీనికి పైప్డ్ నేచరల్ గ్యాస్ (పీఎన్జీ), విద్యుత్ పరికరాల వినియోగం పెరిగేలా చూడాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో ప్రతీ ఇంటికీ పీఎన్జీ కనెక్షన్లు ఇచ్చేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. ఎల్పీజీ సరఫరా, అకాల వర్షాలతో తలెత్తిన పంట నష్టంపై సోమవారం క్యాంపు కార్యాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

## లేఖపై సమాధానం చెప్పలేని జగన్

**వైఎస్ షర్మిల**




అమరావతి బ్యూరో : ఆస్తుల విషయంలో విజయమ్మ లేఖపై సమాధానం చెప్పలేని జగన్.. వైసిపి నేతలతో మాట్లాడిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తనకు ఆస్తులు ఎజెండా కాదని, ఆస్తుల కోసం రాజకీయం చయడం లేదన్నారు. వివేకా హత్య గురించి తాను మాట్లాడితే, ఆస్తుల గురించి మాట్లాడింది వైసిపి నాయకులేనన్నారు. ఒకే అబద్ధాన్ని వంద సార్లు చెబితే అది నిజం అవుతుందని వైసిపి భ్రమ పడుతుందన్నారు. వివేకా హత్యను అవినాష్ రెడ్డి తప్పుదారి పట్టించారన్నారు. గుండెపోటు కట్టుకథ అవినాష్ సృష్టేనని, దానిని సునీత మీదకు నెట్టాలని చూశారన్నారు.

# గ్రామ నడిబొడ్డులో ఉన్న గ్రామ దేవత ఆవరణలో కంపచెట్లు

**దేవాదాయ అధికారు లు పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం దేవాలయమే**





దొర్నిపాడు మార్చి 23 పల్లె వెలుగు న్యూస్

మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో కొలువుదీరి శిలగా మారిన గ్రామ దేవత అంకాలమ్మ దేవత, చౌడేశ్వరి దేవి అమ్మవారు ఒకే గుడిలో కొలువై గ్రామ నడిబొడ్డునఉన్నారు, చౌడేశ్వరి దేవికి చెందిన సుమారు 30 ఎకరాలకు పైగా భూములు కలవు అమ్మవారికి చెందిన భూములన్ని కూడా నీటిపారుదల గల భూములే ఈ భూముల ద్వారా అమ్మవారికి ఆదాయం లక్ష్యంలో ఉన్న ఆలయం చుట్టూ బంకులు, ముళ్ళ చెట్లతో దర్శనమిస్తున్నాయి, జగన్ ప్రభుత్వ హయాంలో ఐదు లక్షల లోపు ఆదాయం ఉన్న దేవాలయాలకు ధర్మకర్త లమండలిని రద్దు చేసినట్లు ఆలయ ఈవో వీరయ్య తెలిపారు దీంతో ధర్మకర్తల మండలి లేక ఇటు ఆలయ అధికారులు, పాలకుల నిర్లక్ష్యంతో గ్రామదేవతలు నిత్య పూజలకు దూరమయ్యారు, అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అమ్మవారు ఉట్ల ఉయ్యాలలో ఊగుతారని నానుడి,ఉండడంతో గ్రామస్తులు అమ్మవారు ఉయ్యాలలో ఊయెందుకు ఉట్ల స్తంభాలను ఏర్పాటు చేశారు, దేవాదాయ శాఖ అధికారులు ఆదాయంపై ఉన్న మక్కువను మరిచి అమ్మవారికి పూజలు పునస్కార్లు సేవలు చేయాలనే సంకల్పాన్ని కలిగి ఉండాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు, ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు ప్రజాప్రతినిధులుస్పందించి ఆలయం చుట్టూ ఉన్న బంకులను ముళ్ళపదలను తొలగించి అమ్మవారి పవిత్రతను కాపాడాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి :మంత్రి ఎన్ఎండి ఫరూక్





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఈరోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ వేదిక ద్వారా పలువురు తమ సమస్యలను మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకువచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మంత్రి ఫరూక్ స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆయన తక్షణమే ఆయా సమస్యలకు సంబంధించిన శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం తరపున, తెలుగుదేశం పార్టీ తరపున నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



పల్లె వెలుగు

కుర్తివాడ గ్రామానికి చెందిన అంతగోని సాయిబాబా ఆదివారం రాత్రి మృతి చెందగా సోమవారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మృతదేహానికి నివాళు లు అర్పించి, కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మన్నే వెంకటేశం, కిష్టాగౌడ్,సిద్దిరామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ స్రవంతి శ్రీనివాస్ కె. రాజయ్యసార్, బాల్ రెడ్డి సార్, మాజీ ఉప సర్పంచ్ పోతాగౌడ్,మోహన్ రావు,వార్డ్ మెంబర్లు మీనా రాజు, మంగళి సాయవ్వ నర్సింలు,వడ్ల మధు, పుట్టి కిరణ్, సాతెలి నారాయణ, కాదురి నారాయణ, ముప్పారం గంగారం, కంది అభి, కాదూరి మోహన్, సంజీవులు ట్పపడీసీల్ , ఆర్కెల విల్సన్, చాకలి సంతు, రఫీయొద్దీన్, మన్నే దత్తు, బొబ్బిడి సంతు స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ కష్టాలకు చెక్: కలెక్టరేట్ నుండి వరకు ఆక్రమణల తొలగింపు





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

నగరంలో ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు మరియు వాహనదారుల ప్రయాణాన్ని సుగమం చేసేందుకు ట్రాఫిక్ పోలీసులు నడుం బిగించారు. సోమవారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వరకు ఉన్న ప్రధాన రహదారిపై ట్రాఫిక్ కు ఆటంకం కలిగిస్తున్న ఆక్రమణలను తొలగించే కార్యక్రమాన్ని ట్రాఫిక్ విభాగం చేపట్టింది. ముఖ్య అంశాలు: జాయింట్ ఆపరేషన్: ట్రాఫిక్ సి.ఐ మన్సూర్ ఉద్దీన్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. క్షేత్రస్థాయిలో ఆక్రమణల తొలగింపు మరియు తదుపరి చర్యల కోసం మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల సమన్వయంతో ఈ డ్రైవ్ నిర్వహించారు. కౌన్సెలింగ్: రహదారులపైకి వస్తువులను చేర్చి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్న దుకాణదారులకు మరియు పాదచారులకు పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. లక్ష్యం: నిత్యం వేలాది మంది రోగులు, ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలు ప్రయాణించే ఈ మార్గంలో ట్రాఫిక్ జాం సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే ఈ చర్యల ముఖ్య ఉద్దేశమని సి.ఐ తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సి.ఐ మాట్లాడుతూ.. ప్రజలు, వ్యాపారస్తులు ట్రాఫిక్ నిబంధనలకు సహకరించి, రహదారులపై ఆక్రమణలు చేయకుండా చూడాలని కోరారు.

# సాదాపురంలో రైతన్న మీకోసం కార్యక్రమం





ఆదోని రూరల్ (పల్లె వెలుగు)

మండల పరిధిలోని సాదాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రైతన్న మీకోసం" కార్యక్రమంలో ఆదోని నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం చేపడుతున్న పథకాల గురించి ఈ సందర్భంగా వివరించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న పథకాలు, ముఖ్యంగా పంచసూత్రాలు, అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి పథకాల ప్రయోజనాలను ఉమాపతి నాయుడు రైతులకు వివరించారు. అదనంగా రాయితీపై విత్తనాల పంపిణీ, ఎరువులు, పురుగుమందుల సరఫరా విధానాలపై సమగ్ర సమాచారం అందించారు. రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ శారదా భాయ్, రంగస్వామి నాయుడు, శ్రీకాంత్ రెడ్డి, ఉమ్మి సలీం, ఎల్.ఎల్.సి చైర్మన్ రామస్వామి, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ డైరెక్టర్ రామకృష్ణ, పట్టణ అధ్యక్షులు తిమ్మప్ప, మండల అధ్యక్షులు శివప్ప, రంగన్న, జిందే శంకర్, బాబు నాయుడు, ఎక్స్ కౌన్సిలర్ అంజి, అయ్యన్న, గిడ్డయ్య, జేసీ బంగారయ్య, శ్రీరాములు గ్రామ నాయకులు రంగస్వామి, శేఖర్, మనోహర్,బిజెపి నాయకుడు రమేష్, జనసేన నాయకులు ఉమేష్,శ్రీకాంత్, మరెప్ప మల్లికార్జున, హుసేని, శీను, గంగన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డిజిటల్ బాటలో జనగణన2027: జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్

**దేశాభివృద్ధికి జనగణనే కీలకం**

**క్షేత్రస్థాయి అధికారులకు పకడ్బందీ శిక్షణ**

**ఈసారి పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో సమాచార సేకరణ**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో





దేశ భవిష్యత్తు ప్రణాళికల రూపకల్పనకు మరియు అభివృద్ధికి జనగణన అత్యంత కీలకమని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. సోమవారం కర్నూలులోని జి. పుల్లయ్య ఇంజినీరింగ్ కళాశాలలో 'జనగణన-2027' తొలి దశలో భాగంగా నిర్వహించనున్న గృహ జాబితా , గృహ జనగణన ప్రక్రియలపై ఫీల్డ్ ట్రైనర్స్ మరియు అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సాంకేతికతతో పారదర్శకత: ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ, 2011 జనగణనతో పోలిస్తే ఈసారి ప్రక్రియ పూర్తిగా భిన్నంగా ఉంటుందని వివరించారు. గతంలో మాదిరిగా కాగితపు ఫారాలు కాకుండా, ఈసారి పూర్తిగా ఆన్‌లైన్/డిజిటల్ విధానంలో సమాచారాన్ని నమోదు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఇందుకోసం క్షేత్రస్థాయిలో పనిచేసే ఎన్యూమరేటర్లు సాంకేతికతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పకడ్బందీగా శిక్షణ: జనగణన నిర్వహణ కోసం ప్రతి మండల స్థాయికి ఇద్దరు అధికారులను నియమించినట్లు జేసీ తెలిపారు. మాస్టర్ ట్రైనర్స్ పాత్ర: శిక్షణ పొందిన అధికారులు క్షేత్రస్థాయి సిబ్బందికి తప్పులు దొర్లకుండా శిక్షణ ఇవ్వాలి. ఖచ్చితత్వం: దేశంలోని ప్రతి పౌరుడి వివరాలు సేకరించే ఈ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రాముఖ్యత: ఎన్నికల నిర్వహణ ఎంత ముఖ్యమో, జనగణన కూడా అంతే ప్రాముఖ్యత కలిగినదని, ఇది దేశ అభివృద్ధి రూపకల్పనకు పునాది అని ఆయన అభివర్ణించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సెన్సెస్ డిప్యూటీ డైరెక్టర్ దివాకర్ బరిహ, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్.జి.వి కృష్ణ, మాస్టర్ ట్రైనర్స్ గోవింద రెడ్డి, సర్వేశ్వర రెడ్డి, షేక్ ఇబ్రహీం మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ లో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం



భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని పట్టణ సీఐ శివలింగం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ శివలింగం మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు రక్తం అందించడానికి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. రక్తదానం చేయడం ఒక గొప్ప సేవ అని, ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. మహిపాల్ మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు, ఉద్యమాలు చేయడమే కాకుండా సమాజ సేవ కార్యక్రమాల్లో కూడా సిఐటియు ముందంజలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరేష్, మహేశ్వర్, సందీప్ రెడ్డి, శివరామరావు, గణేష్, వంశీ, బాల్ రాజ్, కిరణ్, ఉమా, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మీ ఇంటికి – మీ డాక్టర్” మొబైల్ మెడికల్ యూనిట్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్








**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య సేవలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న “మీ ఇంటికి మీ డాక్టర్” విన్నూత్న ప్రాజెక్ట్‌లో భాగంగా మొబైల్ మెడికల్ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రారంభించారు. సోమవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ ఆవరణలో సుమారు రూ. 1.20 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ మొబైల్ మెడికల్ యూనిట్‌ను కలెక్టర్ అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు జి. రాజకుమారి మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు అందుబాటులోనే నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్నామని తెలిపారు. రెడ్ క్రాస్ వంటి సేవా సంస్థలు సమాజానికి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం ప్రాణదానంతో సమానమని, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదాన శిబిరాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య రక్షణలో ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఆమె అన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలను మరింత మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో నివసించే పేదలకు ఉచిత వైద్య సేవలు అందేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. మహిళా సాధికారతపై దృష్టి సారిస్తూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, నాయకత్వ స్థానాల్లో ఎక్కువగా భాగస్వామ్యం కావాలని ఆమె సూచించారు. సమాజంలో మహిళలపై వివక్షను నిర్మూలించడానికి చట్టాలతో పాటు సామాజిక చైతన్యం అవసరమని నొక్కిచెప్పారు. సామాజిక బాధ్యత ప్రతి పౌరుడి ధర్మమని, అవసరమైన వారికి సహాయం చేయడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని, సేవా దృక్పథంతో పనిచేసే సంస్థలకు ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. ఈ మొబైల్ మెడికల్ యూనిట్ మార్చి నుండి మే వరకు నంద్యాల జిల్లాలోని బండి ఆత్మకూరు మండలంలోని 15 గ్రామాల్లో సేవలు అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, సాంకేతిక నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి నాగేశ్వరరావు, రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం పోరాడిన దొమ్మేటి వెంకటరెడ్డి స్ఫూర్తి భావితరాలకు మార్గదర్శకం





**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

సామాజిక న్యాయం, విద్యా ప్రబోధం, అనగారిన వర్గాల హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు దొమ్మేటి వెంకటరెడ్డి స్ఫూర్తిని భావితరాలు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆకాంక్షించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో దొమ్మేటి వెంకటరెడ్డి గారి 174వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, బీసీ సంక్షేమ అధికారి జగ్గయ్య, బీసీ కార్పొరేషన్ ఈడి జాకీర్ హుస్సేన్‌తో పాటు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దొమ్మేటి వెంకటరెడ్డి శెట్టి బలిజ సమాజానికి చెందిన ప్రముఖ నాయకుడిగా, ఆ వర్గం హక్కుల కోసం బ్రిటిష్ పాలన కాలంలోనే పోరాడిన మహోన్నత వ్యక్తిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు న్యాయం జరగాలనే లక్ష్యంతో ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమని కొనియాడారు. విద్య ప్రాధాన్యతను ఎంతో ముందుగానే గుర్తించిన వెంకటరెడ్డి , ముఖ్యంగా వయోజన విద్యకు ప్రోత్సాహం ఇచ్చి ప్రతి ఇంటికి అక్షరాస్యతను తీసుకెళ్లేందుకు కృషి చేశారని తెలిపారు. సామాజిక చైతన్యం, హక్కుల కోసం పోరాట స్ఫూర్తిని ప్రజల్లో నింపిన నాయకుడిగా ఆయన నిలిచారని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో, ముఖ్యంగా బీసీ సంక్షేమ శాఖ సమన్వయంతో నిర్వహించినట్లు తెలిపారు. దొమ్మేటి వెంకటరెడ్డి ప్రస్తుత కోనసీమ జిల్లాలోని బోడసకుర్రు గ్రామంలో జన్మించినట్లు గుర్తుచేసి, కోనసీమ ప్రాంతంలో ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బోడసకుర్రు – పాసర్లపూడి మధ్యనున్న వారధికి వెంకటరెడ్డి పేరు పెట్టాలని స్థానికులు కోరుతున్నారని, ఆయనను శెట్టి బలిజ సమాజ పితామహుడిగా ప్రజలు గౌరవిస్తున్నారని తెలిపారు. ఆయన ఆశయాలు, సేవా భావం భావితరాలకు మార్గదర్శకంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ బలోపేతమే లక్ష్యం: చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ

**జేఎండీ ఉమాదేవితో భేటీ.. విధివిధానాలపై చర్చ**

**త్వరలో డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణుల సంక్షేమమే ధ్యేయంగా కార్పోరేషన్ కార్యకలాపాలను మరింత వేగవంతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పోరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ పేర్కొన్నారు. సోమవారం గొల్లపూడిలోని బీసీ భవన్‌లో కార్పోరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి. ఉమాదేవి చైర్‌పర్సన్ మరియు నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రధానాంశాలు: సమగ్ర చర్చ: ఈ సందర్భంగా కార్పోరేషన్ విధివిధానాలు, అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలు మరియు భవిష్యత్ కార్యాచరణపై జేఎండీ వారితో చైర్‌పర్సన్ మరియు డైరెక్టర్లు సుదీర్ఘంగా చర్చించారు. ప్రమాణ స్వీకారం: త్వరలో నిర్వహించనున్న డైరెక్టర్ల అధికారిక ప్రమాణ స్వీకార కార్యక్రమ ఏర్పాట్లపై చర్చించి, దానికి సంబంధించిన ప్రాథమిక రూపురేఖలను ఖరారు చేశారు. కార్పోరేషన్ లక్ష్యం: విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి ప్రభుత్వ ఫలాలను సమర్థవంతంగా చేరవేసేలా, కార్పోరేషన్ యంత్రాంగం అంకితభావంతో పనిచేయాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఈ సమావేశంలో చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ పాటు కార్పోరేషన్ డైరెక్టర్లు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అధికారుల సమన్వయంతో కార్పోరేషన్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు.

# రైతన్న మీకోసం లో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 23:**



వెలుగోడు లోని దాసరి పేట కాలనీలో సోమవారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి రైతన్న మీకోసం కార్యక్రమంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకంలో భాగంగా అన్నదాతలకు ఏడాదికి 20వేల ఆర్థిక సహాయం అందివ్వడం జరిగింది. మూడవ విడత నిధుల విడుదల సందర్భంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పథకం అమలు తీరు తెన్నులను గురించి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. రైతులతో మమేకమై ఆధునిక వ్యవసాయ పద్ధతులు మెరుగైన మార్కెటింగ్ సాగునీటి భద్రత ప్రకృతి వ్యవసాయంపై ప్రజలతో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి చర్చించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి స్వాతి తో పాటు టిడిపి నాయకుడు డాక్టర్ జాకీర్ హుస్సేన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్యాపిలిలో రాష్ట్రస్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలు

**పల్లె వెలుగు -ప్యాపిలి**



శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని ప్యాపిలిలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి దేశపు ఎడ్ల బండలాగుడు పందెముల కోసం నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేశారు. ఈనెల 27వ తేదీ శుక్రవారం ఉదయం 7 గంటలకు కలచట్ల రోడ్డులో ఈ పోటీలు ప్రారంభం కానున్నాయి. మొదటి బహుమతి రూ. 40,000/ దాతలు ఎస్.వి.టి.టమోటా మార్కెట్, ప్యాపిలి శివ, చంద్ర బ్రదర్స్, సోము, రాము, వినయ్. రెండవ బహుమతి రూ. 30,000/ దాతలు కీ.శే. చల్లా నాగరాజు కుమారులు చల్లా అంజన ప్రసాద్, చల్లా రాఘవేంద్ర, చల్లా శ్రీనివాసులు, మూడవ బహుమతి రూ.25,000/ దాతలు బోరెడ్డి పుల్లారెడ్డి, గడ్డం భువనేశ్వర రెడ్డి, నాలుగవ బహుమతి రూ.20,000/ దాతలు అనుమురాజు బ్రదర్స్ జంగమ్మ బ్రదర్స్, ఐదవ బహుమతి రూ. 15,000/ దాత షేక్ ఖాజాపీర్, ఆరవ బహుమతి రూ. 10,000/దాత నులక పెద్దిరాజు ఏడవ బహుమతి రూ. 8,000/దాత జి. రామ్మోహన్ యాదవ్ అండ్ సన్స్, ఎనిమిదవ బహుమతి రూ. 5,000/ దాత షరాఫ్ మధుసూధన్. అన్నదాన దాతలు: కీ.శే. చల్లా నాగరాజు కుమారులు, పిక్కిలి చిన్నా ఆధ్వర్యంలో మధ్యాహ్నం 12:30 గంటలకు అన్నదాన కార్యక్రమం జరుగుతుంది. ఈ పోటీలకు అవసరమైన బండ రాయిని బంగి నాగరాజు బ్రదర్స్ సమకూర్చారు.సురేష్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తారు. పోటీలో పాల్గొనే వారు రూ.500/ఎంట్రీ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ప్రతి జతకు15 నిమిషాల సమయం కేటాయించబడుతుంది. కేవలం మూడు చెర్నకోలాలు మాత్రమే అనుమతిస్తారు. కమిటీ నిర్ణయమే అంతిమమని నిర్వాహకులైన ప్యాపిలి రైతు సోదరులు, బీసీ కాలనీ వాసులు తెలిపారు. మరిన్ని వివరాలకు 9963069961, 9347946514 నంబర్లను సంప్రదించవచ్చు.

# చంద్రపల్లెలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు మార్చి 28న ప్రారంభం

**పల్లె వెలుగు -ప్యాపిలి**

శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని ప్యాపిలి మండలం చంద్రపల్లె గ్రామంలో ఈ నెల 28-03-2026 శనివారం నాడు భారీ ఎత్తున రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నారు. స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవస్థాన ప్రాంగణంలో గ్రామ పెద్దలు, యువత ఆధ్వర్యంలో ఈ క్రీడా సంబరం జరగనుంది. ఈ పోటీలు మ్యాట్లపై నిర్వహించబడతాయ ని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గల జట్లు ఆ రోజు ఉదయం 7:00 గంటలలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ఉదయం 8:00 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయి. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే జట్లకు ప్రవేశ రుసుము రూ. 500/ నిర్ణయించారు. మొదటి బహుమతి రూ. 30,016/దాతలు రవూఫ్, బ్రదర్స్, డోన్, రెండవ బహుమతి రూ. 25,016దాతలు మెట్టుపల్లె శ్రీనివాసులు, వడ్డేరామాంజనేయులు మూడవ బహుమతి రూ.15,016/దాత చీమల రాజు, రైతుబిడ్డ, నాల్గవ బహుమతి రూ. 5,016/దాత జి.కె.పి యూత్ క్రీడాకారులు తప్పనిసరిగా ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని, అంపైర్ల నిర్ణయమే ఫైనల్ అని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఒక టీమ్‌లో ఆడిన వారు మరో టీమ్‌లో ఆడేందుకు అవకాశం లేదు. క్రమశిక్షణ తప్పినా మద్యం సేవించి ఆడినా అట్టి జట్లను పోటీల నుండి తొలగించడం జరుగుతుంది. మరిన్ని వివరాల కోసం నిర్వాహకులు సందీప్ కుమార్ 9000529393 పుల్లయ్య 6302904652 మద్దికేరి రాము 8332869381 సురేంద్ర 9573774573 లను సంప్రదించాల్సిందిగా కోరారు. క్రీడాభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ పోటీలను విజయవంతం చేయాలని చంద్రపల్లె గ్రామ పెద్దలు ఆహ్వానిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదాలలో ఇరువురు దుర్మరణం





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 23 :**

బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన వేరువేరు రోడ్డు ప్రమాదాలలో ఇరువురు మృతి చెందారని ఎస్సై జగన్మోహన్ సోమవారం పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం గోనపల్లి గ్రామానికి చెందిన బాలకిట్టమ్మ (43) అనే మహిళ రోడ్డు నిర్మాణ పనులకు గాను ఇక్కడికి వచ్చిందని ఎస్ఐ తెలిపారు. సదర్ మహిళ దూదేకుల మౌలాలి అనే వ్యక్తి యొక్క మూడో సైకిల్ పై వెళుతూ ఉండగా మోటార్ సైకిల్ డ్రైవరు అతివేగంగా అ జాగ్రత్తగా మోటార్ సైకిల్ నడుపుతూ, మోటార్ సైకిల్ పై నుండి మహిళను కింద పడవేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. దీంతో బాల కిట్టమ్మ తలకు బలమైన రక్త గాయాలు అయ్యాయని పేర్కొన్నారు. మౌలాలికి కూడా పాక్షికంగా గాయాలయ్యాయని పేర్కొన్నారు. మౌలాలిది కృష్ణారావుపేట పాములపాడు మండలం అని ఎస్ఐ తెలిపారు.ఈ సంఘటన ఈ నెల 21వ తేదీన జరిగిందని మహిళను వెంటనే కర్నూలు జనరల్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం చనిపోయిందని ఎస్ఐ పేర్కొన్నారు. నాయిని చెరువు, ఓంకారానికి చెందిన ఈదన్న (25) ఈనెల 19వ తేదీ మధ్యాహ్నం ఈర్నపాడు గ్రామంలో పని ఉన్నదని చెప్పి మోటార్ సైకిల్ పై వెళ్లి పని ముగించుకొని తిరిగి వస్తూ ఉండగా సంజీవరెడ్డి పొలం వద్ద మోటార్ సైకిల్ పై నుండి కింద పడ్డాడని ఎస్ఐ తెలిపారు.ఈదన్నకు చాతిపై తలపై గాయాలు అయ్యాయని చికిత్స నిమిత్తం అతనిని కర్నూలు ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందని పేర్కొన్నారు చికిత్స పొందుతూ ఈదన్న ఆదివారం రాత్రి మృతి చెందడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. రెండు సంఘటనలకు సంబంధించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ జగన్మోహన్ పేర్కొన్నారు.

## పది పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి



**గడివేము పల్లె వెలుగు దినపత్రికి**

గడివేముల: గడివేముల లోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలైన ఏపీ మోడల్ స్కూల్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి సోమవారం రోజు తనిఖీ చేశారు, పరీక్షా కేంద్రాల యందలి పరిస్థితులను పరిశీలించారు, పరీక్ష జరుగుతున్న తీరును సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మండల విద్యాశాఖ అధికారులు సుబ్బారామి రెడ్డి మరియు రాజేంద్రప్రసాదులతో పరీక్షలు సజావుగా జరిగేటట్లు చూడాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వరాదని సూచించారు.

## స్వర్గదామం లోనే చివరి మజిలీ



**పల్లె వెలుగు బండి ఆత్మకూరు.**

పుట్టిన ప్రతి వ్యక్తికి చివరి మజిలీ స్మశాన వాటిక అని వక్తలు పేర్కొన్నారు. సోమవారం బండి ఆత్మకూరు మండలంలోని చిన్నదేవలాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన స్వర్గ దామాన్ని గ్రామ సర్పంచ్ ఆవులపాటి మధుసూదన్ చౌదరి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కంచర్ల సురేష్ రెడ్డి ప్రారంభించారు. స్మశానంలో పరమేశ్వరుని విగ్రహం, దహన మండపం, మంచినీటి బోరు, నిర్మించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సొంత నిధులతో, దాతల సహకారంతో మరియు పంచాయతీ నిధులతో స్వర్గ ధామాన్ని నిర్మించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుణ్య కార్యక్రమాలకు ప్రతి ఒక్కరి సహకారం ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో టి జి పి జిల్లా ఉపాధ్యక్షుడు కంచర్ల మనోహర్ చౌదరి,తాటికొండ బుగ్గరాముడు, కొరకంచి శంకర్, కొరకంచి లింగారెడ్డి శాఖమురు సుబ్బారెడ్డి,పెద్ద పుల్లయ్య,తిమ్మసారి నాగేశ్వరావు తదితరులు గ్రామ పెద్దలు,వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో, వేగంగా పరిష్కరించాలి: జేసీ నూరుల్ ఖమర్







**అర్జీదారులకు స్పష్టమైన ఎండార్స్‌మెంట్లు ఇవ్వాలి**

**రీ-ఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక పర్యవేక్షణ అవసరం**

**కలెక్టరేట్‌లో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహణ**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రజల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదును అధికారులు ప్రత్యేక దృష్టితో, అత్యంత నాణ్యతతో మరియు వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో ఆయన పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అధికారులకు జేసీ జారీ చేసిన కీలక ఆదేశాలు: పెండింగ్ ఉండకూడదు: అధికారుల వద్ద ఉన్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, ఎటువంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని సూచించారు. ఆన్‌లైన్ సిస్టమ్‌లోని అర్జీలను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. స్పష్టమైన సమాధానం: అర్జీదారులకు అందజేసే ఎండార్స్‌మెంట్లు (పరిష్కార లేఖలు) స్పష్టంగా ఉండాలని, మొక్కుబడిగా సమాధానాలు ఇవ్వకూడదని ఆదేశించారు. రీ-ఓపెన్ అర్జీలపై నజర్: ఒకసారి పరిష్కారమైనట్లు భావించి, మళ్ళీ రీ-ఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని జేసీ పేర్కొన్నారు. అవి మళ్లీ పెండింగ్‌లోకి వెళ్లకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సి. వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలందరికీ 2 సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలి





**ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు నిధులు ఇవ్వాలి.**

**24వ తేదీ సిపిఐ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కు తరలి రండి.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలని, పట్టణంలోని ప్రతి పేదవాడికి 2 సెంట్ల ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు వార్డు వార్డునా తిరుగుతూ ప్రజలను చైతన్యపరిచారు. గతంలో పట్టణంలోని వార్డు సచివాలయాల వద్ద ఇంటి స్థలాల కోసం అర్జీలు ఇచ్చిన ప్రతి ఒక్కరూ ఈ పోరాటంలో పాల్గొని, 24వ తేదీ (మంగళవారం) నిర్వహించనున్న తహసీల్దార్ కార్యాలయం ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమం ఉదయం పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్ నుండి భారీ ర్యాలీగా ప్రారంభమై శ్రీనివాస సెంటర్, రాజ్ థియేటర్, టెక్కే మార్కెట్ యార్డు మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు కొనసాగుతుందని నాయకులు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పి. మురళీధర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి. సోమన్న, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జి. లక్ష్మీదేవి, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి పి. సుశీలమ్మ, సిపిఐ నాయకురాలు సరోజమ్మ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ జి. హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల నుండి మీ ఇంటికి -మీ డాక్టర్

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 23:**

వచ్చేనెల ఏప్రిల్ నుండి బండి ఆత్మకూరు మండలంలో మీ ఇంటికి మీ డాక్టర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్ట నున్నట్లు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పేద ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు గాను వినూత్నమైన రీతిలో మీ ఇంటికి మీ డాక్టర్ కార్యక్రమాన్ని కలెక్టర్ లాంఛనంగా నంద్యాలలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. మీ ఇంటికి మీ డాక్టర్ కార్యక్రమాన్ని వచ్చేనెల నుండి బండి ఆత్మకూరు మండలంలో ని 15 గ్రామాలలో చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ ద్వారా రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ ద్వారా సిఎస్ఆర్ నిధుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ మొబైల్ టీం లో ఒక డాక్టరు నర్సు ఫార్మసిస్టు డ్రైవర్ అందుబాటులో ఉండి పేదలకు ఆరోగ్య సేవలను అందిస్తారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. బండి ఆత్మకూరు మండలంలో గిరిజన ప్రాంతాలతో పాటు మిగతా గ్రామాలలో కూడా సేవలను అందిస్తారు. మొబైల్ టీమ్ లో ఉన్న 5 మంది సభ్యులు గ్రామీణ ప్రాంతాలలో పర్యటించి సేవలు అందిస్తారని వారి సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. వీరు అందించే సేవలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం ఉండదు అన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలతో మొబైల్ టీం సిబ్బంది సఖ్యతతో మెలిగి వారికి సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని టీం సభ్యులకు కలెక్టర్ సూచించారు. అయితే సంబంధిత వైద్యాధికారులకు ఇందుకు సంబంధించిన మార్గదర్శక సూత్రాలు అందేలా కలెక్టర్ చర్యలు తీసుకుంటున్నారు.



## అక్రమ నీటి దందాపై ఉక్కుపాదం మోపాలి

**పల్లె వెలుగు మార్చి 23:**



శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగండ్ల డివిజన్ లోని గోపనపల్లి తండాలో యథేచ్ఛగా సాగుతున్న భూగర్భ జలాల అక్రమ రవాణాపై నల్లగండ్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు సురేందర్ గళమెత్తారు. నిబంధనలకు విరుద్ధంగా భూగర్భ జలాలను తోడేస్తూ, వ్యాపార లాభాల కోసం ప్రజల దాహార్తిని విస్మరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన డిప్యూటీ కలెక్టర్ మరియు ఎంఆర్ఓకు వినతి పత్రం సమర్పించారు. నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గోపనపల్లి తండాలో కొంతమంది ఇంటి యజమానులు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా భారీ బోర్లను ఏర్పాటు చేశారు. ఇంటి అవసరాల కోసం కాకుండా, నీటిని పూర్తిగా వాణిజ్య పరంగా వాడుకుంటున్నారని . రోజుకు వందలాది లారీ ట్యాంకర్ల ద్వారా ఈ నీటిని బయటి ప్రాంతాలకు తరలిస్తూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారని పల్లపు సురేందర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రమాదంలో భూగర్భ జల మట్టం ఈ అక్రమ కార్యకలాపాల వల్ల కలిగే నష్టాలను ఆయన ప్రధానంగా ప్రస్తావించారు:విచ్చలవిడిగా నీటిని తోడేయడం వల్ల స్థానిక గ్రామస్తుల ఇళ్లలోని బోర్లు ఎండిపోతున్నయాని సామాన్య ప్రజలు దైనందిన అవసరాలకు కూడా నీరు దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భూగర్భ జలాలు అడుగంటిపోవడం వల్ల భవిష్యత్తులో ఈ ప్రాంతంలో శాశ్వత నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

# నాడు ఓషదులతో పునీతను..నేడు కాలుష్యాలతో కలుషితను-పావన తుంగభద్రనిది మనోగతం





మంత్రాలయం మార్చి23 (పల్లె వెలుగు)

కర్ణాటక రాష్ట్రంలోని సహ్యాద్రి కొండల్లో, కోనల్లో సాక్షాత్తు శ్రీమహావిష్ణువు అవతారమైన వరాహమూర్తి కోరల నుంచి జాలువారినవి తుంగ, భద్ర నదులు. కొండకోనల్లోని వనమూలికల ఓషదుల సారంతో పుణీతమై ఈనీటిని సేవించిన ప్రజలకు ఆయు రారోగ్యాలను ప్రసాదిస్తోంది. అంతటి విశిష్టతను సంతరించుకొన్న తుంగభద్ర నది మానవ తప్పిదాల కారణంగా కాలుష్యపు కోరల్లో చిక్కి నేడు దయనీయంగా మారిమింది. ఈ నదిలో పుణ్యస్నానాలు చేసేభక్తులకు శారీరక రుగ్మతలు తగ్గిపోయే మాట దేవుడెరుగు. కానీ నీటి లోని కాలుష్యాల కారణంగా చర్మవ్యాధులు సోకే అవ కాశాలు వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి అనటంలో అతిశయోక్తి లేదని చెప్పవచ్చు. మానవ తప్పిదాలతో కలుషితం అవుతున్న పుణ్యతీర్థాలు:- 'గంగా పానం..తుంగాపానం- ఒకనాటి మాట. నదీతీర ప్రాంతాల పుణ్యక్షేత్రాలు, పట్టణాలు, గ్రామాలకు చెందిన కలుషిత నీరు తంగభద్ర నదలో కలిసి నీటి పవిత్రతను రూపుమాపు తోంది. శాస్త్రీయంగా గంగా జలం శ్రీమహావిష్ణువు కోరల నుంచి ఉద్భవించిందని ఈ కారణంగా నీరు తియ్యటి రుచిని కలిగి ఉంటుందని తెలుస్తోంది. అలాంటి పావన జలం సేవించడం ఆరోగ్య దాయకమని, ఔషద గుణాలను రంగరించుకొన్న తుంగభద్ర నదిలో స్నానం చేయటం వల్ల పలురకాల చర్మవ్యాధులు, శారీరక రుగ్మతలు తొలగిపోతాయని పురాణేతిహాసాలు సైతం పేర్కొనడం గమనార్హం. ఇంతటి చారిత్రక విశిష్టతను సంతరించుకొన్నా మానవ తప్పిదాల కారణంగా ఈపుణ్యనదులు కలుషిత మౌతున్నాయి. కాలుష్యపు కోరల్లో చిక్కి విలవిల లాడుతున్నాయి. ముఖ్యంగా తుంగభద్ర నదీతీరగ్రామాల నుంచి మురుగునీరు ఈనదిలో కలుస్తున్నాయి. దీంతో ఈనది నీటిలో ఔషదగుణాలు నశించి కలుషితమయ్యాయి. ఈవిపత్కర పరిస్థితినుంచి తుంగభద్రనది తీరగ్రామాల నుంచి వచ్చే మురుగునీరు ఈనదిలో కలుస్తున్నాయి. దీంతో ఈనదినీటిలో ఔషదగుణాలు నశించి కలుషితమయ్యాయి. ఈవిపత్కర పరిస్థితి నుంచి తుంగభద్ర నదిని గట్టెక్కించే నాథుడేడీ అంటే అది సమాధానం లేని మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలి పోతుంది. ఈనది కాలుష్యా లతో కలిసి కాలుష్య కాసారంగా మారుతోంది. తీరగ్రామాల చెత్తాచెదారం ఈనదిలోనే కలుస్తోంది. 2008లో తుంగభద్రనది వరదలతో కాలుష్యాలు కొట్టకుపోయినా పలు తీరగ్రామాల మురుగునీరు ఇప్పటికీ తుంగభద్రనదిలో కలుస్తోంది. అందుకు ఉదాహరణగా మంత్రాలయం పుణ్యక్షేత్రాన్ని చెప్పవచ్చు. నాడు ఔషదగుణాలు కలిగిన తుంగభద్ర నదినీరు రంగు, రుచిని కోల్పోయి నిస్సారం అయ్యింది. ఇప్పటికైనా తీరగ్రామాల ప్రజలు మురుగు నీటిని తుంగభద్ర నదిలోకి వదలకుండా అధికారులు చర్యలు చేపట్టి తుంగభద్ర చారిత్రక విశిష్టతను కాపాడ గలిగితే భావితరాలకు మెరుగైన వ్యాధినిరోధక శక్తిని సంతరించుకొన్న నీటిని అందించే అవకాశాలు ఉన్నాయని చెప్పవచ్చు. దీనిపై తీరగ్రామాల ప్రజలు నదీతీర కాలుష్యాలను తొలగించి గ్రామాల ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదనుకుంటే గ్రామాలకు గ్రామాల ప్రజలకు మురుగునీరే శరణ్యమైంది. దీనిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తుంగభద్రని మరో మానససరోవరంగా మార్చే అవకాశాలుంటాయని చెప్పవచ్చు.

# విలేజ్ మార్కెట్ అభివృద్ధికి 17 లక్షల 50 వేల రూపాయలు నిధులు విడుదల



మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ దేశాయ్ మాధవరావు





నందవరం పల్లె వెలుగు మార్చి 23

నందవరం మండలంలో నందవరం గ్రామంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి సహకారంతో విలేజ్ మార్కెట్ అభివృద్ధికి 17 లక్షల 50 వేల రూపాయలు నిధులు విడుదల అయినట్లు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్,టిడిపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మాధవరావు దేశయ్ తెలిపారు. నాబార్డ్ డిస్టిక్ డెవలప్మెంట్ మేనేజర్ సుబ్బారెడ్డి, నాబార్డ్ దామోదర్ రెడ్డి సోమవారం మాధవరావు దేశయ్ తో కలసి విలేజ్ మార్కెట్ ను సందర్శించారు.నాబార్డ్ అధికారులు విలేజ్ మార్కెట్ ను పరిశీలించి,నిర్మాణానికి కొలతలు, సూచనలు చేశారు.ఈ సందర్భంగా మాధవరావు దేశయ్ మాట్లాడారు.గతంలో టిడిపి హయంలో గ్రామ అభివృద్ధి కొరకు విలేజ్ మార్కెట్ నిర్మాణాన్ని చేపట్టామన్నారు.నిర్మాణం చివరి దశలో ఉండగా వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విలేజ్ మార్కెట్ నిర్మాణాన్ని గాలికి వదిలేసిందన్నారు.వైసీపీ ప్రభుత్వంలో మార్కెట్ నిర్మాణాన్ని చేపట్టాలని చాలా సందర్భాలలో నేను వారి దృష్టికి తీసుకువెళ్లిన తమకేమీ పట్టినట్లు వ్యవరించారని విమర్శించారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి తరువాత దాని నిర్మాణానికై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు.ఆయన స్పందించి కూటమి అధినేతలతో నిధులు మంజూరు చేయించారన్నారు.వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు.బీవీ జయ నాగేశ్వరరెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మండలంలో కోట్ల రూపాయల వ్యయంతో రోడ్ల నిర్మాణాన్ని చేపట్టామన్నారు.ఆయన సహకారంతో నిర్వీరమైన చిల్డ్రన్ పార్క్ కూడా అభివృద్ధి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.గ్రామ అభివృద్ధికి చేసిన కృషిపై మాధవరావు దేశయ్ ను గ్రామ ప్రజలు,వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో గ్రామంలో ఆయన అధికారంలో ఉన్నప్పుడు విలేజ్ మార్కెట్ కు విశేషంగా కృషి చేశారన్నారు. చివరి దశలో నిలిచిన నిర్మాణాన్ని పూర్తి కావడానికి ఆయన శ్రమించారని ప్రజలు తెలిపారు.మార్కెట్ నిర్మాణానికి కదలికలు రావడంతో కూరగాయల వ్యాపారస్తులు సంతోషం వ్యక్తం చేశారు.రోడ్ల పైన కూరగాయలను అమ్ముతూ ఇబ్బందులు ఎదుర్కొన్నామని ఈ ఎట్టకేలకి మాధవరావుదేశయ్ చొరవతో మార్కెట్ కళ నెరవేరుతుందన్నారు.

# శెట్టిబలిజ సామాజిక సంస్థ వ్యవస్థాపకుడు దొమ్మేటి వెంకట రెడ్డి ఘనముగా జయంతి వేడుకలు

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.






నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో శెట్టి బలిజ సామాజిక సంస్థ వ్యవస్థాపకుడు దొమ్మేటి వెంకట్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రముఖ సంఘసంస్కర్త మరియు శెట్టిబళిజ సామాజిక సంస్థ వ్యవస్థాపకుడైన దొమ్మేటి వెంకట రెడ్డి 1853 మార్చి 23న ఆంధ్రప్రదేశ్ లోని కోనసీమ ప్రాంతంలో జన్మించారు. దొమ్మేటి వెంకట రెడ్డి గారు తన జీవితాన్ని విద్య మరియు అభ్యున్నతికి అంకితం చేసిన ప్రముఖ సంఘసంస్కర్త. 1853 మార్చి 23 న వ్యవసాయ కుటుంబంలో జన్మించిన దొమ్మేటి వెంకటరెడ్డి. 18వ శతాబ్దంలో భారతదేశంలో పేదరికం, ఆకలి భాదలతో ప్రజలు నిత్యం తల్లడిల్లేవారు. శెట్టిబలిజ సమాజానికి విద్య, ఐక్యత, గౌరవం తీసుకువచ్చిన గొప్ప సామాజిక సంస్కర్తగా ఆయన గుర్తింపు పొందారు. శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించి వారి అభ్యున్నతికి విశేషంగా కృషిచేశారు. బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన దొమ్మేటి వెంకటరెడ్డి సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ తో పాటు సాయుధ బలగాల డిఎస్పి శ్రీనివాసరావు , రిజర్వ్ ఇన్స్పెక్టర్లు బాబు, మంజునాథ్, సురేష్ బాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఓ మనిషి ప్రతికూల ఆలోచనలు మానుకో- ప్రగతి పథంలో సాగిపో...

పల్లె వెలుగు:

మనిషి జీవితం సమస్యల వలయం
ఒక సమస్య తీరిన తర్వాత మరో సమస్య జనిస్తుంది
సమస్యలు పరస్పరం పోటీ పడుతాయి
సమస్యల పరిష్కారంలో ప్రాధాన్యత క్రమంపై
మనిషి దృష్టి పెట్టాలి సమస్యల పరిష్కారానికి
ప్రయత్నించే వ్యక్తి తన శక్తి సామర్థ్యాలపై నమ్మకాన్ని
కలిగి ఉండాలి. మనల్ని మనం అసమర్థులుగా భావించుకుంటె
మన మనసు అదే నిజమని నమ్ముతుంది.
యద్భావం తద్భావతే అన్నట్లు మనసు ఏది అనుకుంటుందో
జీవితంలో అదే జరుగుతుంది. మానవ మనుగడకు
మనసే దిక్సూచి మనసులో కలిగే భావాలే సిద్ధాంతాలై
పాలనా విధానాలై మానవ సంక్షేమానికి దారులవుతాయి
మనపై మనకు నమ్మకం సడలితే కొత్త సమస్యలు.
సవాళ్లను స్వీకరించడానికి భయపడతాం.
నైపుణ్యాల్లో వెనుకబడి పడి పోటీని ఎదుర్కోలేం
ఆత్మన్యూనత ఆందోళన పెరిగి ఆలోచన తరిగి
క్రియాశూన్యులమై పరాన్న జీవులుగా ఇతరులపై
ఆధారపడ పడతాం నిరాశ నిస్పృహలను వీడి
పట్టుదల ధైర్యం సంకల్పం ఆత్మవిశ్వాసాన్ని నింపుకో
చిన్న ఓటమికి చితికి పోకు నిన్నటి ఆజయాలను
తలుచుకుంటూ కుంగి పోకు, నేటి అవకాశాలను
అందిపుచ్చుకోకుండా సోమరిగా మిగిలిపోకు
నిన్నటి చెడును నేడే మరచిపో..., పూర్తిస్థాయిలో రేపటి వెలుగుల
కోసం ప్రగతి మార్గాన సాగిపో. చీకటిని చూసి వెనుకడుగు వేయకు
చీకటిని తిడుతూ కూర్చోకు ఒక చిరుదివ్వెను వెలిగించు
అవమానాలతో ఆగిపోకు తెగించి పోరాడితేనే చరిత్రలో
చిరస్మరణీయుడివి అవుతావు నీసంకల్పమే నీకు వెలుగు
బాటవుతుంది. చిమ్మ చీకటిలో నైనా వెలుగును వెతుక్కో
నీ ఆత్మ విశ్వాసమే నీకు అసలైన ఆయుధం మనిషి తనలో ఉన్న శక్తి
ప్రతిభా సామర్థ్యాలు పూర్తి స్థాయిలో
వినియోగించడానికి ప్రయత్నించాలి మనిషి చేసే పనిని మధ్యలో
ఆపేసి నాతో ఇది కాదు అనే నిరాశావాదానికి తెరతీస్తాడు
విజయాన్ని సాధిస్తామన్న విశ్వాసం లేకపోవడం ప్రతి విషయాన్ని
ప్రతికూలంగా ఆలోచించడం ఇతరులతో పోల్చుకొని
కుంగిపోవడం ఈ జన్మకు ఇంతే అనే నిర్వేదంతో నిర్ణయాలు
తీసుకోలేని జీవనశైలికి అలువాటు పడుతాడు మనపై మనకు నమ్మకమే
విజయానికి తొలి మెట్టు పనిని మొదలుపెట్టు ప్రగతిని సాధించు
ప్రతికూల ఆలోచనలు మానుకో..ప్రగతి పథంలో సాగిపో
సందేహాల సంకెళ్లను తెంచుకో లక్ష్యసాధనకై
ప్రభంజనంలా సాగిపో అపజయాలే విజయానికి
సోపానమని నమ్ముకో నిన్నటి అపజయాలే
నేడు గుణపాఠాలుగా స్వీకరించాలి. కాలాన్ని వృధా చేయకు
గమ్యం వైపు సాగిపో కష్టాల కడలిని దాటి ప్రగతి తీరానికి చేరుకో
అలలు ఎగిసిపడితేనే కదా సముద్రానికి అందం
కష్టాలు ఎదురైతేనే కదా గెలుపుకు అసలైన అర్థం
ప్రగతి మార్గాననీఅడుగు నూతన సృజన కావాలి విజయ్ శిఖరాగ్రాన నీకీర్తి
పతాకం రెపరెపలాడాలి వికసిత భారత్ లక్ష్య
సాధనకై ప్రగతి శీల ఆలోచనలతో ఆర్థిక
శక్తిగాఎదిగి సుస్థిరాభివృధిలో జగతిని శాసించాలి.



నేదునూరి కనకయ్య అధ్యక్షులు తెలంగాణ
ఎకనామిక్ ఫోరం ఫ్రీలాన్స్ రచయిత కాలమిస్ట్
కరీంనగర్.

# ఆత్మకూరు ఆర్డీవో గా వెంకట శివ

బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 23 :



ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ అధికారిగా వెంకట శివ పదవి బాధ్యతలు చేపట్టారు. 2020 నుండి 2023 వరకు రుద్రవరం తాసిల్దారుగా వెంకట్ శివ పని చేశారు. ఆ తర్వాత పదోన్నతి పై నంద్యాల రైల్వే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పని చేశారు. ఆత్మకూరు ఎలక్ట్రో రిజిస్ట్రేషన్ ఆఫీసర్ గా పనిచేస్తూ అక్కడి నుండి చిత్తూరు జిల్లా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పని చేస్తూ, తిరిగి ఆత్మకూర్ ఆర్డీవో గా బదిలీ అయి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు రెవెన్యూ ఉద్యోగులు ఆర్డిఓ వెంకట శివను కలిసి అభినందనలు తెలియజేశారు.

## పదవ తరగతిపరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన రాష్ట్ర పరిశీలకు రాలు,అనురాధ మేడం

దొర్నిపాడు మార్చి 23 పల్లె వెలుగు న్యూస్

జిల్లాలోజరుగుతున్న 10 వ తరగతి పరీక్ష కేంద్రాలనుతనిఖీ చేసేందుకు రాష్ట్ర పరిశీలకురాలు ఎం అనురాధ ఆకస్మికంగాతనిఖీ చేశారు, అందులో భాగంగా సిరివెళ్ల మండలంలోనిఎర్రగుంట్ల ఆర్లగడ్డ, దొర్నిపాడు పరీక్ష కేంద్రాలను సోమవారం జిల్లా అబ్జర్వర్ స్థానంలో ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు, పరీక్షల ఏర్పాట్లు, విధానము, నిర్వహణ పై సంతృప్తిని వ్యక్తం చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి మనోహర్ రెడ్డి తెలిపారు,

## వీధి కుక్కల స్థావరంగా ఎంపీడీవో కార్యాలయం




హోళగుంద పల్లె వెలుగు మార్చి 23



హోళగుంద మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ప్రస్తుతం వీధి కుక్కల స్థావరంగా మారిన పరిస్థితి కనిపిస్తోంది. ఏకంగా కార్యాలయం లోపలే కుక్కలు నిద్రిస్తున్న దృశ్యాలు వెలుగులోకి రావడంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు తమ పనుల కోసం వచ్చే ప్రభుత్వ కార్యాలయంలో ఇలాంటి పరిస్థితులు నెలకొనడం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. కార్యాలయ భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం, అధికారుల నిర్లక్ష్యం కారణంగానే కుక్కలు స్వేచ్ఛగా కార్యాలయంలోకి వచ్చి అక్కడే గుమ్మిగుడి నిద్రిస్తున్నాయని అంటున్నారు. ఈ పరిస్థితిపై వెంటనే స్పందించి, కార్యాలయానికి ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ. 75 వేలు విరాళం

టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్



హోళగుంద పల్లె వెలుగు మార్చి 23

మండల పరిధిలోని మార్లమడికి గ్రామంలో సుంకలమ్మ దేవి గుడి నిర్మాణ కార్యక్రమం ఎంతో భక్తి శ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ సందర్భంగా గుడికి సంబంధించిన ఫ్లోరింగ్ గ్రానైట్ టైల్స్ కోసం తమ వంతు సహాయంగా సుమారు రూ.75 వేలను టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆయన సేవలను కొనియాడుతూ అందరికి సహాయం చేయడం అభినందనీయమని అన్నారు. అనంతరం ఈబీజీ గోవింద్ గౌడ్ కు శాలువాలు కప్పి, పూల హారాలతో ఘనంగా సన్మానించారు. గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామ దేవత గుడి నిర్మాణం అనేది ప్రతి ఒక్కరి భక్తి, బాధ్యతల ప్రతిబింబమని తెలిపారు. అందరూ ఐక్యంగా సహకరిస్తే గుడి నిర్మాణం త్వరితగతిన పూర్తవుతుందని చెప్పారు. అలాగే గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎప్పుడూ ముందుండి తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.



# రైతే దేశానికి వెన్నెముక: ఎమ్మెల్యే దస్తగిరి





గూడూరు పల్లెవెలుగు మార్చి 23

రైతు బాగుంటేనే దేశంబాగుంటుందని, కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి అన్నారు. సోమవారం గూడూరు మండలంలోని గుడిపాడు గ్రామమునందు అన్నదాత సుఖీ భవ-పీఎం కిసాన్ మూడో విడత నిధుల విడుదల కావడంతో నాలుగవ రోజు గుడిపాడు గ్రామం నందు డోర్ టు డోర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులకు ఆర్థికంగా అండగా నిలవడానికి కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం కలిసి పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో నిధులను జమ చేసిందన్నారు.రైతు సంక్షేమమే దేశాభివృద్ధికి బాట వేస్తుందని పేర్కొంటూ,రైతులు బలంగా ఉంటేనే ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని ఎమ్మెల్యే అన్నారు మొత్తం మీద 2025-26 సంవత్సరానికి రాష్ట్ర వ్యాప్తంగా 8985 కోట్ల రూపాయలను సుమారు 46 లక్షల రైతులకు మూడు విడతలుగా అందిచడం జరిగింది అన్నారు. ముఖ్యంగా కోడుమూరు నియోజవర్గానికి మూడవ విడతలో 35052 రైతులకి సుమారు 19.72 కోట్ల రూపాయలనుఇవ్వడంజరిగిందన్నారు.అలాగే రైతన్నా మీకోసం ద్వారా కూటమి ప్రభుత్వం పంచ సూత్రాలతో రైతులకు ఉపయోగపడేలా ముందుకెళ్తుందని తెలియ జేసారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తూ సంక్షేమాన్ని అందిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.ఈకార్యక్రమంలో తాసిల్దార్ వెంకటేష్ నాయక్ వ్యవసాయాధికారి దస్తగిరి రెడ్డి.మండల కన్వీనర్ సురేష్. కూటమిప్రజా ప్రతినిధులు,ప్రభుత్వ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, టీడీపీ నాయకులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాల రూపురేఖలు మార్చిన సీఆర్పీఎఫ్ పోలీస్ ఉదారత: మధుశావళిని అభినందించిన యూటీఎఫ్ నాయకులు







పల్లె వెలుగు - ప్యాపలి

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని కోరుతూ,పాఠశాల భక్తిని చాటుకున్నారు ఒక సీఆర్పీఎఫ్ పోలీస్ ప్యాపలి మండలం రామకృష్ణాపురం ప్రాథమిక పాఠశాల రూపురేఖలను మార్చడంలో ఆయన చూపిన చొరవ అందరికీ ఆదర్శంగా నిలిచింది. రామకృష్ణాపురం ప్రాథమిక పాఠశాల భవనం పెయింటింగ్ లేక, కనీసం పాఠశాల పేరు కూడా కనిపించని దయనీయ స్థితిలో ఉండేది. ఈ పరిస్థితిపై ఆవేదన చెందిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాలకృష్ణ నాయక్, ఇదే గ్రామానికి చెందిన, ప్రస్తుతం సీఆర్పీఎఫ్ లో పనిచేస్తున్న మధుశావళి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన మధుశావళి, సుమారు ₹24,000 విరాళంగా అందజేసి పాఠశాల భవనానికి రంగులు వేయించి కొత్త కళను తెచ్చారు. "నేను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి నా వంతు సహాయం చేయడం నాకు ఎంతో సంతృప్తిని ఇచ్చింది" అని ఈ సందర్భంగా మధుశావళి పేర్కొన్నారు.ప్రశంసల జల్లు సామాజిక స్పృహ కలిగిన నాయకుడిగా, యూటీఎఫ్ మండల కార్యవర్గ సభ్యుడిగా ఉంటూ పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు గోపాలకృష్ణ నాయక్ చొరవను గ్రామస్తులు కొనియాడారు. ఈ సందర్భంగా దాత మధుశావళిని పాఠశాల సిబ్బందిని యూటీఎఫ్ జిల్లా



కార్యదర్శి అబ్దుల్ లతీఫ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు భార్గవి, యూటీఎఫ్ మండల నాయకులు రాజేంద్ర, అమీర్, రహీం, శేషయ్య, మదన్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నాయునిపల్లెలో శ్రీ కళ్యాణరామ స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

ఘనంగా మూడు రోజులపాటు భక్తి, సాంస్కృతిక కార్యక్రమాలు

కాశి నాయన మార్చి 23( పల్లె వెలుగు)

కడప జిల్లా కాశినాయన మండలం నాయునిపల్లె (హరిజనవాడ) గ్రామంలో శ్రీ కళ్యాణరామ స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించేందుకు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు విస్తృత ఏర్పాట్లు చేశారు. మార్చి 23 నుండి 25 వరకు మూడు రోజులపాటు ఈ మహోత్సవం ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక వేడుకలతో జరగనుంది. మొదటి రోజు సోమవారం (23-03-2026) ఉదయం గంగానయనము, గణపతి పూజ, యాగశాల ప్రవేశం, కలశస్థాపన, రుద్రాభిషేకం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించబడతాయి. సాయంత్రం అంకురారోహణం, అగ్ని ప్రతిష్ట, హోమాలు జరుగుతాయి. రాత్రి 9 గంటలకు మున్నెల్లి పెద్ద






ఓబులేసు ఆధ్వర్యంలో కులుకు భజన, కోలాటం వంటి సాంప్రదాయ కార్యక్రమాలు ఆకట్టుకోనున్నాయి. రెండవ రోజు మంగళవారం (24-03-2026) పూజలు, హోమాలు, చండీ హోమం వంటి విశేష కార్యక్రమాలు జరుగుతాయి. సాయంత్రం మహాస్నపన, క్షీరాభిషేకం, కుంకుమార్చన నిర్వహిస్తారు. రాత్రి శ్రీ రామాంజనేయ యుద్ధ సీను మరియు భక్త చింతామణి పూర్తి నాటక ప్రదర్శన శ్రీ సాయి నాట్య కళాసమితి ఆధ్వర్యంలో జరుగనుంది.మూడవ రోజు బుధవారం (25-03-2026) ఉదయం విగ్రహ ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ఠ, శిఖర కలశ ప్రతిష్ఠ, ధ్వజారోహణం, శ్రీ సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహిస్తారు. సాయంత్రం గుండు సందెం వంటి కార్యక్రమాలు ఉంటాయి. ఈ మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించబడుతుంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు ఆహ్వానిస్తున్నారు. ఇట్లుడ శ్రీ కళ్యాణరామ స్వామి భక్త బృందం, నాయునిపల్లె గ్రామ ప్రజలు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలి

**వంద రోజుల క్యాంపెయిన్ ద్వారా విస్తృత అవగాహన.**




జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

క్షయ వ్యాధి నిర్మూలనకు సమష్టిగా కృషి చేసి జిల్లాను క్షయ రహితంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం ప్రపంచ క్షయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంక, డిఎంహెచ్ఓ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల క్షయ (టిబి) వ్యాధి వస్తుందని తెలిపారు. ఈ బ్యాక్టీరియా ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తూ, శరీరంలోని ఇతర భాగాలపై కూడా ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. క్షయ వ్యాధిగ్రస్తుల నోటి నుండి వచ్చే లాలాజలపు చుక్కల ద్వారా ఈ వ్యాధి సులభంగా వ్యాపిస్తుందని, దగ్గు, తుమ్ము, మాట్లాడటం, పాడటం వంటి సందర్భాల్లో ఇతరులకు సోకే ప్రమాదం ఉంటుందని వివరించారు. అందువల్ల ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, దగ్గు వచ్చినప్పుడు నోరు మూయడం, అనుమానాస్పద లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలందరికీ మెరుగైన ఆరోగ్య సేవలను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "క్షయ రహిత భారత్ (టి.బి ఫ్రీ ఇండియా)" కార్యక్రమంలో భాగంగా జిల్లా యంత్రాంగం మరియు ఆరోగ్య శాఖ సంయుక్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వంద రోజుల ప్రత్యేక క్యాంపెయిన్ ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. అలాగే, నిక్షయ పోషణ అభియాన్ కింద క్షయ రోగులకు పౌష్టికాహారం కోసం నెలకు రూ.1000 వరకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (బి బి టి) ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు వివరించారు. క్షయ నిర్ధారణ కోసం ఛాతీ ఎక్స్-రే, శ్లేష్మ పరీక్ష వంటి ప్రాథమిక పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్చి 24న జరిగే ప్రపంచ క్షయ దినోత్సవాన్ని పురస్కరించుకుని "జనభాగస్వామ్యంతో క్షయను అంతం చేద్దాం" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు





**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని హెచ్ పి పెట్రోల్ బంకు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సోమవారం స్థానికుల వివరాల మేరకు.. అహోబిలానికి చెందిన కాశీ విశ్వనాథ్ రెడ్డి (40) డీ కొట్టాల గ్రామంలో బంధువులకు పెళ్లి కార్డులు పంచి తిరుగు ప్రయాణం అయి నంద్యాలకు వస్తున్నారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ఘటనలో విశ్వనాథ్ రెడ్డి కుడి కాలికి తీవ్ర రక్త గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న మహానంది రోడ్డు విభాగం పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. వెంటనే గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై విచారణ చేపడుతున్నట్లు మహానంది ఎస్ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు.

# రాజ్ విహార్ సర్కిల్‌లో ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్: 30 మందికి జరిమానా





**ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్‌లపై కొరడా**

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు: ట్రాఫిక్ సి.ఐ**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నగరంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. సోమవారం స్థానిక రాజ్ విహార్ సర్కిల్ వద్ద ట్రాఫిక్ సి.ఐ మన్సూర్ ఉద్దీన్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రధాన ఉల్లంఘనలపై నిఘా: ఈ తనిఖీల్లో భాగంగా ప్రధానంగా ట్రిపుల్ రైడింగ్ (ముగ్గురు ప్రయాణించడం), వాహనం నడుపుతూ సెల్ ఫోన్ మాట్లాడటం, మరియు మైనర్ డ్రైవింగ్ (వయసు నిండని వారు వాహనాలు నడపడం) వంటి నిబంధనల ఉల్లంఘనలను పోలీసులు గుర్తించారు. నిబంధనలు అతిక్రమించిన దాదాపు 30 మంది వాహనదారులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు. కౌన్సెలింగ్ మరియు హెచ్చరిక: జరిమానాలు విధించడమే కాకుండా, ఉల్లంఘనదారులకు మరియు వారి తల్లిదండ్రులకు (మైనర్ల విషయంలో) పోలీసులు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ..ప్రాణాలను పణంగా పెట్టి ట్రిపుల్ రైడింగ్ చేయవద్దని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వాహనం నడిపేటప్పుడు ఏకాగ్రత దెబ్బతినేలా సెల్ ఫోన్లు వాడటం ప్రమాదకరమని పేర్కొన్నారు. నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రజలు సహకరించాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి, నిబంధనలు పాటించాలని ఆయన కోరారు.

# విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక భరోసా "పీఎం విద్యాలక్ష్మి" పథకం విజయవంతం

**బద్వేల్ చైర్మన్ నారిశెట్టి సుప్రజ**




**బద్వేల్: మార్చ్ 23 (పల్లె వెలుగు)**

ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నత విద్య కలలను నిజం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "పీఎం విద్యాలక్ష్మి" పథకం విశేష స్పందన పొందుతోందని బద్వేల్ ఏ ఎం సి చైర్మన్ నారిశెట్టి సుప్రజ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రవేశపెట్టిన ఈ పథకం విద్యార్థులకు ఆర్థికంగా బలమైన మద్దతుగా నిలుస్తోందన్నారు.దఈ పథకం ద్వారా కేవలం రెండు పేజీల సరళమైన దరఖాస్తుతోనే విద్యార్థులు సులభంగా రుణం పొందగలుగుతున్నారు. ముఖ్యంగా, కేవలం 8 రోజుల్లోనే రుణ మంజూరు పూర్తవుతుండటం విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు గొప్ప ఊరటనిస్తోంది.మొదటి ఏడాదిలోనే ఈ పథకం ద్వారా కోర్సు ఫీజుల కోసం మొత్తం 7,229 కోట్ల రుణాలు విడుదల చేయడం విశేషమని తెలిపారు. ఉన్నత చదువులు ఆర్థిక సమస్యల వల్ల ఆగిపోకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ భవిష్యత్తును బలపరచుకోవాలని నారిశెట్టి సుప్రజ పిలుపునిచ్చారు.

# జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్ కొరత లేదు - ఆందోళన అవసరం లేదు

**అవసరానికి మించి బుకింగ్స్ చేయొద్దు.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో ఎల్‌పీజీ గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని, ప్రజలు అనవసర ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం అనంతరం అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ఇటీవలి అపోహల కారణంగా గ్యాస్ కొరత ఉందన్న ప్రచారం ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని తెలిపారు. జిల్లాలో సాధారణంగా రోజుకు సుమారు 5,500 ఎల్‌పీజీ గ్యాస్ బుకింగ్స్ నమోదవుతుండగా, ప్రస్తుతం భయాందోళనల ప్రభావంతో ఆ సంఖ్య 10,000 వరకు పెరిగిందని పేర్కొన్నారు. అయితే సరఫరాలో ఎలాంటి అంతరాయం లేదని, వినియోగదారులు అవసరానికి మించి బుకింగ్స్ చేయకుండా సహకరించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో ఇండక్షన్ స్టవ్‌ల వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ఇండక్షన్ స్టవ్‌ల లభ్యత, ధరలు తదితర వివరాలను సేకరించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్యాస్ కనెక్షన్ల విషయంలో కొన్ని ప్రాంతాల్లో ఎంపిడిఓలు, పంచాయతీ కార్యదర్శులు




సమర్పించిన నివేదికల్లో తేడాలు ఉన్నట్లు గుర్తించామని క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి ఖచ్చితమైన వివరాలను సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు సరైన సమాచారం అందించడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిఓ ను సన్మానించిన రెవెన్యూ సిబ్బంది



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు మార్చి 23 :**

ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకట శివను రెవెన్యూ సిబ్బంది సోమవారం సన్మానించారు. ఆత్మకూరు ఆర్డీవో గా వెంకట శివ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రెవిన్యూ ఉద్యోగులు సిబ్బంది ఆర్డిఓ వెంకట శివను సన్మానించి అభినందించారు.

# ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ



చట్టపరమైన మార్గంలో ప్రతి ఒక్కరికీ న్యాయం అందించడమే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వివాదాలు, పోలీస్ సంబంధిత ఇబ్బందులను నేరుగా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఫిర్యాదుదారులతో వ్యక్తిగతంగా మాట్లాడిన ఎస్పీ, వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకుని, అందిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించారు. తక్షణ పరిష్కారం కోసం సంబంధిత సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొన్ని అంశాలపై సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి వేగవంతమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతూ ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకం రోజురోజుకు మరింత పెరుగుతుందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి పైరవీలు అవసరం లేకుండా నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 16 అర్జీలు**





**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి రోజూ ఉదయం క్షేత్రస్థాయిలో పర్యటించాలని కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు సంబంధించి 16 ఫిర్యాదులను స్వీకరించిన కమిషనర్, సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, డిసిపి వెంకటరమణ, ఎంఈ మనోహర్ రెడ్డి, మెప్మా పిడి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయ సాధనే లక్ష్యంగా ఉద్యమిస్తాం

**ఘనంగా విప్లవ వీరుల 95వ వర్ధంతి.**



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన విప్లవ వీరులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ ల త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయ సాధన కోసం నిరంతరం పోరాడుతామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు పేర్కొన్నారు. సోమవారం భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతిని పురస్కరించుకొని ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ కార్యాలయంలో అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగనాయుడు మాట్లాడుతూ.. స్వాతంత్రం మా జన్మహక్కని నినదించి, బ్రిటిష్ పార్లమెంట్ పై బాంబు విసిరి తన నిరసనను చాటిన ధీశాలి భగత్ సింగ్ అని కొనియాడారు. కేవలం 23 ఏళ్ల చిరుప్రాయంలోనే మాతృభూమి విముక్తి కోసం ఉరికంబాన్ని ముద్దాడిన ఆ వీరుల స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమన్నారు. నాటి బ్రిటిష్ పాలకుల మెకాలే విద్యా విధానమే నేడు కూడా కొనసాగడం విచారకరమని ఆయన విమర్శించారు. ప్రస్తుత పాలకులు విద్యను సామాజిక అవసరాలకు కాకుండా, కార్పొరేట్, కాషాయ శక్తుల ప్రయోజనాల కోసం మారుస్తున్నారని మండిపడ్డారు. విద్యారంగానికి కేంద్ర బడ్జెట్‌లో 20 శాతం, రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం, అలాగే జీడీపీలో 6 శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా, పాలకులు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భగత్ సింగ్ ఆశించిన సమసమాజ స్థాపన కోసం విద్య, ఉపాధి రంగాల్లో విప్లవాత్మక మార్పులు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య, నాయకులు నాగరాముడు, ధనుంజయ, లక్ష్మీదేవి, సోమన్న, హరినాథ్, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాల ద్వారా యువతకు విస్తృత ఉద్యోగావకాశాలు - జిల్లా కలెక్టర్ రాజకుమారి

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**




జిల్లాలో నిరుద్యోగ సమస్యను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనంతరం, నంద్యాలలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మార్చి 25న నంద్యాల పట్టణంలోని ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని ఎన్టీఆర్ షాదీ ఖానాలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్, హెచ్‌క్యూహెచ్‌సీఎస్, యూనిసాఫ్ట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, డీపీ చాక్లెట్ ప్రైవేట్ లిమిటెడ్, టాటా రిడ్ ప్రైవేట్ లిమిటెడ్, యాక్సిస్ బ్యాంక్, చోళమండలం గోల్డ్ లోన్స్, టాటా ఎలక్ట్రానిక్స్, పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్, డిక్సన్ టెక్నాలజీస్, జీపీఎస్ రెన్యువబుల్ ఎనర్జీ, అంబర్, వోల్టాస్ లిమిటెడ్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర సంస్థల హెచ్ఆర్ ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. పదవ తరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్, బి/డి/ఎం ఫార్మసీ మరియు పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాబ్ మేళా ద్వారా కనీసం 1500 ఉద్యోగాలను భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఎక్సైజ్ చట్టం ప్రకారం పునరావాసం పొందుతున్న విద్యార్థులు కూడా జాబ్ మేళాలో పాల్గొనేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను సూచించారు. జాబ్ మేళాకు సంబంధించిన వివరాల కోసం 9182217075, 8297812530 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చని, లేదా వెబ్‌సైట్‌ను సందర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డీఆర్ఓ రాము నాయక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంక, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి కళ్యాణి, సెట్కూర్ సీఈఓ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త బురుజు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయాలి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల.**




జిల్లాలోని డోన్ మండలంలోని కొత్త బురుజు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమం అనంతరం అధికారులతో పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 9వ తేదీన కొత్త బురుజు గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా, ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యతను జిల్లా పరిపాలనకు అప్పగించిన విషయాన్ని ఆమె గుర్తుచేస్తూ, ప్రతి శాఖ సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. గ్రామంలోని ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీరు అందించేందుకు ఫంక్షనల్ హౌస్‌హోల్డ్ ట్యాప్ కనెక్షన్లు (ఫీఎుజం) కల్పించాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని ఆదేశించారు. ఈ పనులకు సుమారు రూ. 30 లక్షల వ్యయం అవుతుందని అంచనా వేస్తూ, అవసరమైన అనుమతులను ఈ నెలాఖరులోగా పూర్తి చేసి, ఏప్రిల్ మొదటి వారంలోనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, గ్యాస్ కనెక్షన్లు లేని సుమారు 46 ఇళ్లకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేసి, కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో మరుగుదొడ్ల కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి, గ్యాప్ రిపోర్ట్ ఆధారంగా అవసరమైన చోట మరుగుదొడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని తెలిపారు. గ్రామాన్ని స్వచ్ఛంగా, ఆరోగ్యవంతంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న చిన్న సిసి రోడ్డు పనులను కూడా ఆలస్యం లేకుండా పూర్తి చేసి, రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలని ఆదేశించారు. కొత్త బురుజు గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నిర్దేశించిన గడువుల్లో పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# పథకాల అమలులో వేగం పెంచండి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**




జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సేవల మెరుగుదల, అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ అనంతరం పలు అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నందున, మున్సిపల్ కమిషనర్లు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి తిరుపతి, నాయుడుపేట ప్రాంతాల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యాలయాల్లో ఫైళ్ల నిర్వహణ, వాట్సాప్ సేవలు, కె పి ఐ డేటా ఎంట్రీలను మెరుగుపరచాలని, సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల నుంచి ప్రభుత్వ సేవలపై ప్రతికూల స్పందన వస్తోందని, దీనిని సరిచేసేందుకు అన్ని శాఖలు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండ్లు, ఆర్.ఓ.ఆర్ సేవలు, రోడ్ల మరమ్మతులు, రవాణా శాఖ సేవలు, గురుకుల పాఠశాలల పనితీరు మెరుగుపరచాలని ఆదేశించారు. వచ్చే గురువారం నాటికి 18 లక్షల డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. తహసీల్దార్లు, ఎంపీడీఓలు, జిల్లా అధికారులు సమానంగా లక్ష్యాన్ని పూర్తి చేయాలని చెప్పారు. ప్రతి శాఖలో ప్రజా సంతృప్తి స్థాయి కనీసం 75 శాతం పైగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదో తరగతి పరీక్షల నేపథ్యంలో పాఠశాలల్లో పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు, గాలి వెలుతురు సమృద్ధిగా ఉండేలా పర్యవేక్షించాలని తెలిపారు. విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని సూచించారు. ప్రభుత్వ సేవలకు సంబంధించిన వాట్సాప్ నంబర్లపై విస్తృత ప్రచారం చేపట్టి, ప్రతి కార్యాలయంలో హోర్డింగ్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా కలెక్టరేట్‌కు తీసుకురాకుండా, ఆన్‌లైన్ లేదా 1100 నంబర్ ద్వారా పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా వడగాల్పుల నివారణ చర్యలు చేపట్టి, ట్రాఫిక్ జంక్షన్ల వద్ద గ్రీన్ షేడ్ నెట్స్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్లను సూచించారు. అక్షరాంధ్ర కార్యక్రమంలో పెండింగ్‌లో ఉన్న అభ్యాసకుల ఫలితాలను తక్షణమే అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని 3,000 ఖాతాల్లో ఉన్న అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్లను గుర్తించి అభివృద్ధి పనులకు వినియోగించే ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటివరకు కేవలం 79 ఖాతాల నుండి రూ.48.72 లక్షలు మాత్రమే జమ అయినందున, మిగిలిన ఖాతాల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణాన్ని అభినందించిన కలెక్టర్, నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. సరైన క్యూరింగ్ లేకపోతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆధునిక సాంకేతికతల వినియోగంతో రోడ్ల జీవితకాలాన్ని పెంచాలని సూచించారు. జిల్లాలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించండి





**పిజిఆర్ఎస్ ద్వారా 206 దరఖాస్తుల స్వీకరణ.**

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 121 దరఖాస్తుల స్వీకరణ.**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి జి.రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ప్రజా ఫిర్యాదులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించి ఎప్పటికప్పుడు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంక, డిఆర్ఓ రామునాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వేగవంతంగా వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఓపెన్ చేసి చూస్తూ ఉండాలని పలుమార్లు ఆదేశించినప్పటికీ ఇంకా 104 దరఖాస్తులు ఓపెన్ చేసి చూడకపోవడం విచారకరమన్నారు. రీఓపెన్ దరఖాస్తులకు సంబంధించి ఇంకా 305 దరఖాస్తులు రీఓపెన్ చేయడం జరిగిందని వాటిపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధుల ద్వారా వచ్చే వినతులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటికి తొలి ప్రాధాన్యంతో పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 121 అర్జీల స్వీకరణ భూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 121 దరఖాస్తులు స్వీకరించగా వాటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 9, అడంగల్ సవరణలకు సంబంధించినవి 24, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి 12, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించినవి 29, రెవెన్యూ కోర్టు విచారణలు/ఆర్ఓఆర్‌కు సంబంధించినవి 14, సర్వే, రీ-సర్వేలకు సంబంధించినవి 30, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి 3 గా ఉన్నాయని కలెక్టర్ వివరించారు. పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు. 1) సిరివెళ్ల మండలం, ఎర్రగుంట్ల గ్రామంలో రహదారి నిర్మాణం కోసం స్థలం కేటాయించడం జరిగిందని, అందులో సగభాగం రోడ్డు కూడా నిర్మించడం జరిగిందని మిగతా రోడ్డు నిర్మాణ సమయంలో సదరు రహదారి నిర్మాణానికి కేటాయించిన భూమి తమదని నిర్మాణం జరగకుండా కంపచెట్లు అడ్డుగా వేయడం జరిగిందని, సదరు అంశాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని సిరివెళ్ల తహశీల్దార్, ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. 2) బనగానపల్లె గ్రామం, పెరుసోమల గ్రామానికి చెందిన రాహుల్ పవర్ గ్రిడ్ సంస్థ వారు గ్రామస్తులకు సమాచారం ఇవ్వకుండా బ్లాస్టింగ్ చేస్తున్నారని జిల్లా కలెక్టర్ అర్జీ సమర్పించగా అందుకు సంబంధించిన అనుమతులను పరిశీలించడంతో పాటు నష్టపరిహారం కోసం కూడా ఎక్కువ శాతం రైతులు దరఖాస్తు చేసుకోవడం జరుగుతోందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని బనగానపల్లె ఆర్డీఓను కలెక్టర్ ఆదేశించారు. 3) నంద్యాల మండలం అయ్యలూరు గ్రామానికి చెందిన జి.పద్మావతి తనకు పిఎం కిసాన్ పథకం క్రింద జమ కావాల్సిన నగదు జమ కాలేదని అందుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు.

# పన్ను వసూళ్లలో ఉదాసీనత వీడాలి : కమిషనర్ పి.విశ్వనాథ్

**మొండి బకాయిదారుల ఆస్తుల జప్తు వేగవంతం**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



కర్నూలు నగర పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లలో ఉదాసీనత వైఖరి వీడి వేగవంతం చేయాలని కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ విభాగ సిబ్బందితో పన్ను వసూళ్లపై సమీక్ష నిర్వహించారు. వసూళ్లు స్వల్పంగా ఉన్న టాప్ 50 సచివాలయాల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలంటే పన్ను వసూళ్లు కీలకమని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలని తెలిపారు. మిగిలిన గడువు చాలా తక్కువగా ఉన్నందున బకాయిదారులకు మరింత సమయం ఇవ్వకుండా కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. ఒత్తిడులకు తలొగ్గకుండా మొండి బకాయిదారుల ఆస్తుల జప్తు ప్రక్రియను వెంటనే వేగవంతం చేయాలని ఆదేశించారు. సిబ్బంది కొరత ఉన్నచోట ఇతర కార్యదర్శుల సహకారం తీసుకుని వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కాన్ఫరెన్స్‌లో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్వోలు జునైద్, స్వర్ణలత, వాజిద్, ఆర్ఐలు, అడ్మిన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.రంగాపురంలో ఘనంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం –ఎడ్ల బండలాగుడు, కబడ్డీ పోటీల సందడి

**పల్లె వెలుగు -ప్యాపిలి**

ప్యాపిలి మండలంలో ఎస్.రంగాపురం గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో ఈ నెల 27-03-2026వ తేదీన శ్రీ సీతారామ అభయచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది. ఈ వేడుకను పురస్కరించుకొని గ్రామంలో ఆధ్యాత్మిక, క్రీడా సంబరాలు మిన్నంటనున్నాయి. ఈ కార్యక్రమ నిర్వహణలో పలువురు దాతలు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు. కీ.శే. సుంకర చెన్నప్ప, కీ.శే. సుంకర అంజినమ్మ కుమారులు సుంకర జయరాముడు 27-03-2026, మరిమేసి విజయడు (28-03-2026) అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కమతం రామిరెడ్డి, పెద్దపూడెళ్ల దేవగిరి అంజినేయ బోడెన్న కుమారులు ఈ వేడుకలకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని దూలం ఇప్పించిన దాతలుగా అందించారు. మార్చి 27న ఉదయం 8:30 గంటలకు ప్రారంభమయ్యే ఆరు పళ్ళ లోపు ఎడ్ల బండలాగుడు పోటీలకు దాతలు భారీ నగదు బహుమతులను ప్రకటించారు. ప్రథమ బహుమతి రూ. 80,000/ఎస్ వి టి టమోటా మార్కెట్ ప్యాపిలి, శివ,చంద్ర బ్రదర్స్ సోము, రాము వినయ్. ద్వితీయ బహుమతి రూ. 70,000/ బత్తుల రామేశ్వర రెడ్డి తండ్రి చంద్ర రెడ్డి, ఎర్రగుంట్ల పల్లె. తృతీయ బహుమతి రూ. 60,000/ మరిమేసి నాగన్న, మరిమేసి రాముడు, జోన్నగిరి రంగన్న కుమారులు, పి. సుధాకర్. నాల్గవ బహుమతి రూ. 50,000/ బండమీది వెంకటరాముడు, బండమీది రామాంజినేయులు తండ్రి నాగన్న. ఐదవ బహుమతి రూ. 40,000/మరిమేసి ఈశ్వరయ్య, తలారి చిన్న అంజినయ్య, మరిమేసి సర్వేశ్, పెనుగొండ భాస్కర్. వీరితో పాటు 6 నుండి 10వ స్థానాల్లో నిలిచిన విజేతలకు కూడా రాచపోటి రామాంజినమ్మ, జోన్నగిరి బాలపు, బావిపల్లె సురేష్ వంటి దాతలు బహుమతులు అందజేస్తున్నారు. కబడ్డీ పోటీలు: కబడ్డీ పోటీల విజేతలకు సుంకర నాగరాజు, మరిమేసి పెద్ద వెంకటేష్ కుమారులు నరసింహ గుడిపాడు రూ. 30,000/దేవకుంట రాఘవేంద్ర, సూర్యప్రతాప్ రూ. 20,000/మరియు బండమీది సుధాకర్, సుంకర కేశవ్ రూ. 10,000/ బహుమతులు స్పాన్సర్ చేశారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 8:00 గంటలకు చీటీలు వేయించుకోవాలని, ప్రవేశ రుసుము రూ. 500/- చెల్లించాలని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం వేళల్లో భక్తుల కోసం శ్రీరామ కీర్తనలు, ఆర్కెస్ట్రా కార్యక్రమాలు అలరించనున్నాయి.

# పెద్దహ్యాట కబడ్డీ టోర్నమెంట్ ఘన విజయం







**బహుమతులు అందజేసిన ఈబిజీ గోవింద్ గౌడ్, ఈబిజీ బ్రదర్స్**

**హోళగుంద పల్లె వెలుగు మార్చి 23**

మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామ దేవర సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ అత్యంత ఉత్సాహభరితంగా, క్రీడాస్ఫూర్తి నిండుగా జరిగింది. గ్రామ యువతలో క్రీడాపై ఆసక్తి పెంపొందించే లక్ష్యంతో ఈ టోర్నమెంట్‌ను అద్భుతంగా నిర్వహించడం అభినందనీయమైంది. హోరాహోరీగా సాగిన కబడ్డీ టోర్నమెంట్ మొదటి విజేతలుగా వందవాగిలి టీమ్ నిలిచారు. వీరికి టిడిపి ప్రధాన కార్యదర్శి ఈ బీజీ గౌడ్ బ్రదర్స్ రూ.20వేల నగదు బహుమతి అందజేశారు. రెండవ విజేతలుగా కె.ఎం.టి టీం విజయం సాధించింది. వీరికి శివప్రకాష్ లెజెండ్ రూ.15 వేల నగదు బహుమతి అందజేశారు. మూడవ విజేతలుగా పెద్దహ్యాట టీం నిలిచింది. వీరికి చిన్నహ్యాట మంజునాథ రూ. 10 వేల నగదు బహుమతి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఐక్యత, పట్టుదల పెంపొందుతాయని పేర్కొన్నారు. గ్రామానికి మంచి పేరు తీసుకురావడంలో యువత ముందుండాలని ఆకాంక్షించారు. పెద్ద హ్యాట దేవర పురస్కరించుకుని ఇంత గొప్ప స్థాయిలో కబడ్డీ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పెద్దహ్యాట గ్రామంలో క్రీడా ఉత్సాహాన్ని మరింత పెంచిన ఈ కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచిందని అన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ



**ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ.**

**సమస్యల పరిష్కారానికి సంబంధిత ఎస్.హెచ్.ఓలకు తక్షణ ఆదేశాలు.**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**

**పల్లె వెలుగు మార్చి 23**

సంగారెడ్డి జిల్లా సురక్ష ప్రతినిధి: ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి ఫిర్యాదులను స్వీకరించారు. బాధితుల సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత అంశాలపై ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోతే ఎలాంటి భయాలు లేకుండా మధ్యవర్తిత్వం లేకుండా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

# లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాటం

**ఐఎఫ్‌టియు జాతీయ ఉపాధ్యక్షులు ప్రసాద్**

**అమరావతి బ్యూరో : పల్లె వెలుగు మార్చి 23**



కార్మిక చట్టాల స్థానంలో తెచ్చిన లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మికవర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఐఎఫ్‌టియు జాతీయ ఉపాధ్యక్షులు పి ప్రసాద్ పిలుపునిచ్చారు. లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఐఎఫ్‌టియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన విజయవాడలో ర్యాలీ, ధర్నాను సోమవారం నిర్వహించారు. బహిరంగ సభకు ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షులు కె పోలారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ అమరత్వం పొందిన మార్చి 23న లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఐఎఫ్‌టియు పిలుపునిచ్చిందన్నారు. నాడు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సమరశీలంగా పోరాడి నవ్వుతూ ఉరికంబాలెక్కిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల త్యాగాల స్ఫూర్తితో నేటి కార్మికవర్గం మరింత పట్టుదలగా ఉద్యమాలు చేపట్టాలన్నారు.

# వన్యప్రాణుల సంరక్షణ పై అవగాహన





**మహానంది, పల్లె వెలుగు**

మహానందిలోని పర్యావరణ కేంద్రంలో హైదరాబాద్ కన్జర్వేషన్ సొసైటీ రీజనల్ ఆర్గనైజర్ శ్రీధర్ వన్యప్రాల సంరక్షణపై సోమవారం అటవీశాఖ అధికారులకు, సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అడవుల్లో జీవించే వన్నప్రాణులకు ప్రాణ రక్షణ కల్పించి, అగ్ని ప్రమాదాల గురించి ఎలా రక్షించుకోవాలో తెలియజేశారు. అనంతరం ఆయనతోపాటు పశు వైద్యులు డాక్టర్ శివానంద్ లు వన్యప్రాణులకు ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అంటువ్యాధుల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అడవుల్లో జీవించే ప్రతి వన్యప్రాణిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల -బండి ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ జా, మహానంది డీఆర్వో హైమావతి, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘన స్వాగతం

## అసెంబ్లీ పరిశీలకుడిగా మల్లికార్జున్ రెడ్డి బాధ్యతలు





**పోరుమామిళ్ల, మార్చి 23 ( పల్లె వెలుగు)**

పోరుమామిళ్లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బద్వేల్ నియోజకవర్గం అసెంబ్లీ పరిశీలకుడిగా దుగ్గాయపల్లె మల్లికార్జున్ రెడ్డి నియమితులై, తొలిసారిగా పోరుమామిళ్లకు విచ్చేసిన సందర్భంగా ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ, నియోజకవర్గ యువ నాయకుడు మరియు రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. అనంతరం నియోజకవర్గంలోని ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించి పార్టీ బలోపేతం, కార్యకర్తల సమన్వయం, రాబోయే రాజకీయ వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గోవిందరెడ్డి మార్గదర్శకత్వంలో బద్వేల్ నియోజకవర్గం 2004 సంవత్సరం నుంచి విజయపథంలో కొనసాగుతోందని, ప్రతి కార్యకర్త అంకితభావమే ఈ విజయాలకు మూలమని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేస్తేనే 2029లో జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడగలమని స్పష్టం చేశారు. 2004 నుంచి ఇప్పటివరకు ఓటమి ఎరుగని నియోజకవర్గంగా బద్వేల్ నిలవడానికి కార్యకర్తల నిరంతర కృషి ప్రధాన కారణమని అన్నారు. వైయస్ కుటుంబంతో ఈ ప్రాంతానికి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేస్తూ, దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజాహిత దృక్పథంతో బ్రహ్మసాగర్ ప్రాజెక్టును పూర్తి చేసి నీరు అందించిన విషయాన్ని ప్రస్తావించారు. కాంగ్రెస్ కాలం నుంచి ప్రారంభమైన ఈ బంధం వైఎస్ఆర్సిపి స్థాపన తర్వాత మరింత బలపడిందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఏడు మండలాలు వెనుకబడిన ప్రాంతాలుగా ఉన్నప్పటికీ, వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చిందని, బద్వేల్ సమీపంలో సెంచరీ ఫ్యాక్టరీ ఏర్పాటు వంటి చర్యలు చేపట్టినట్టు వివరించారు. రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్ సమన్వయకర్త కల్లూరు రమణారెడ్డి, మైదుకూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు రాజగోపాల్ రెడ్డి, మండల అధ్యక్షులు సుదర్శన్, హనుమంతు రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రవిచంద్ర రెడ్డి, జడ్పిటిసిలు ముత్యాల ప్రసాద్, గురువి రెడ్డి, రాష్ట్ర, జిల్లా అనుబంధ విభాగాల నాయకులు మరియు ఇతర పార్టీ ప్రముఖులు పాల్గొన్నారు.

# విద్యార్థి ల హక్కుల కోసం

## ఉద్యమించాలి.. ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్

**కోసిగి మార్చి 23 (పల్లెవెలుగు):**




సోమవారం నాడు ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా స్థానిక బకోసిగి సీపీఐ కార్యాలయం నందు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్, సీపీఐ మండల కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ భగత్ సింగ్ పంజాబ్ ప్రాంతంలోని ఖత్కర్ కలాన్ అనే గ్రామంలో 1907 సెప్టెంబర్ 28న జన్మించాడు. 20 సంవత్సరాల కాలంలోనే బ్రిటిష్ వారిని గడ గడ లాడించి, 23 సంవత్సరాల వయసులోనే భారత మాత దాస్య శృంఖలాల నుండి విడిపించడం కోసం ప్రాణ త్యాగం చేసి, ప్రతి భారతీయుడిలో విప్లవాగ్నిని రగిలించిన యోధుడు. భగత్ సింగ్ అంటేనే ఒక మండే అగ్నిగోళం, జ్వలించే నిప్పుకణిక దేశ స్వాతంత్ర్యం కోసం తన స్నేహితులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగించి, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరికొయ్యను ముద్దాడారు. మర్చి 23, 1931న అసువులు బాశారు. నిరంకుశ బ్రిటిష్ ప్రభుత్వం వారి ముగ్గురిని నిల్చోబెట్టి ఉరి తీసింది. ఉరికొయ్య ముందు ఆ ముగ్గురు నిల్చుని ఏ మాత్రం భయపడలేదు. ఆ ధైర్యమే ప్రవాహంలా మారి నేటి తరాలకు చేరిందని వారు అన్నారు. వారి స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై విద్యార్థి, యువత పోరాటాలు కొనసాగించాలని వారు పిలుపునివ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సీపీఐ నాయకులు తాయన్న, ఈరన్న, మూకయ్య ఏఐవైఎఫ్ నాయకులు జీవన్, కోసిగయ్య ఏఐఎస్ఎఫ్ నాయకులు మల్లికార్జున, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ వుమెన్స్ లీగ్‌లో జంపాపురం సావిత్రి

**కోసిగి, మార్చి - 23 (పల్లెవెలుగు):**




ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా జంపాపురం గ్రామం లో గుడ్డె సావిత్రి ఒక సాధారణ ఆటో డ్రైవర్ కుమార్తె ఇండియన్ వుమెన్స్ లీగ్ ఫుట్‌బాల్ టీమ్‌లో ఎంపికైంది. ఈ విజయం కేవలం ఆమె సాధన మాత్రమే కాదు, కుటుంబ ఏకతాంశం, గ్రామీణ పోరాటం యొక్క చిహ్నం. 1వ తరగతి నుండి ×బొ -2 వరకు ఆమె యాత్ర గ్రామీణ యువతకు ప్రేరణ. కుటుంబ నేపథ్యం: కష్టాల మధ్య ఆశల కాంతి గుడ్డె బస్సప్ప మరియు శారదమ్మ దంపతులుకు నలుగురు కూతుర్లకు తల్లిదండ్రులు, తండ్రి ఆటో నడుపుతూ కుటుంబ ఖర్చులు చూసుకుంటారు. “నా కూతుర్లు చదువుకోవాలి, ఉన్నత స్థాయిలో ఉండాలి“ అనే ఆశతో రోజూ కష్టపడతారు. తల్లి శారదమ్మ ఇంటి పనులతో పాటు చిన్న చిన్న పనులు చేసి సహాయపడతారు. కుటుంబంలో పెద్ద కూతురు సువర్ణ వివాహం అయి స్థిరపడింది. రెండో కూతురు శైలజ కు ఇటీవల పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది ఇది కుటుంబానికి మొదటి పెద్ద విజయం. మూడో కూతురు సావిత్రి లో ఎంపికైంది. చిన్న కూతురు ఇప్పుడు డిగ్రీ చదువుతోంది. ఈ నలుగురు కూతుర్లు కష్టాల మధ్య పెరిగి, ప్రతి ఒక్కరూ వారసత్వాన్ని మార్చుకున్నారు. బస్సప్పా చెప్పినట్లు, “ఆటోలో కష్టపడి పెట్టిన డబ్బు ఇప్పుడు ఫలితం ఇస్తోంది.“ సావిత్రి విద్యాభ్యాస యాత్ర: గ్రామం నుండి హైదరాబాద్ వరకు సావిత్రి 1వ తరగతి నుండి 4వ తరగతి వరకు గ్రామ పాఠశాలలో చదివింది. ఆమెకు స్పోర్ట్స్ పైన ఆసక్తి ఉండటం తో 5 వ తరగతి నుండి తల్లిదండ్రులు హైదరాబాద్ లో స్పోర్ట్స్ స్కూల్ చేర్చటం. జరిగింది అక్కడ హాస్టల్ లో ఉంటూ, డిగ్రీ వరకు విద్యాభ్యాసం పూర్తి చేసింది. హైదరాబాద్‌లో మొదట భయం వచ్చింది, కానీ తండ్రి డబ్బు పంపిస్తూ ప్రోత్సహించాడు“ విద్యతో పాటు ఫుట్‌బాల్ పట్ల ఆమె అభిరుచి బాల్యంలోనే మొదలైంది. గ్రామంలో అమ్మాయిలు ఫుట్‌బాల్ ఆడటం అసాధారణం. కానీ సవిత్రి “అమ్మాయిలు ఫుట్‌బాల్ ఆడకూడదు“ అని చుట్టుపక్కలవారు చెప్పినా, తల్లిదండ్రులు ప్రోత్సహించారు. హైదరాబాద్‌లో డిగ్రీ చదువుతూ, స్థానిక క్లబ్‌ల్లో ఆడటం మొదలుపెట్టింది. ఙ.ఖ.= ఫుట్ బాల్ అకాడమీ: కోచ్ నాగరాజు మార్గదర్శకత్వం సావిత్రి ఫుట్ బాల్ కెరీర్ లో మలుపు తిరిగింది ఙ.ఖ.= ఫుట్‌బాల్ అకాడమీలో. హైదరాబాద్‌లోని ఈ అకాడమీ తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి. కోచ్ నాగరాజు ఒక అనుభవజ్ఞుడు సావిత్రిని గుర్తించారు. “ఆమెలో స్పీడ్, స్టామినా, టీమ్ స్పిరిట్ ఉన్నాయి“ అని నాగరాజు చెప్పారు. అకాడమీలో రోజూ 4 గంటల శిక్షణ ఫిట్‌నెస్, డ్రిబ్లింగ్, షూటింగ్, ట్యాక్టిక్స్. సావిత్రి చదువుతూ, శిక్షణ చేస్తూ సమతుల్యం పాటించింది. కోచ్ నాగరాజు శిక్షణ పద్ధతి ప్రత్యేకం. “మహిళల ఫుట్‌బాల్‌లో మెంటాలిటీ ముఖ్యం. సావిత్రి దాన్ని చాటింది, అకాడమీలో ఆమె డిఫెన్డర్‌గా మొదలై, మిడ్‌ఫీల్డర్‌గా మారింది. స్టేట్ లెవల్ మ్యాచ్‌ల్లో తన ఆట ఆకర్షించింది. ఈ శిక్షణే ట్రయల్స్‌కు దారితీసింది. : ఇండియా ఫుట్‌బాల్ అసోసియేషన్ నిర్వహించే ఈ లీగ్ మహిళల ఫుట్‌బాల్‌ను ప్రోత్సహిస్తుంది. ఈ ఏడాది 14 టీమ్‌లు పాల్గొంటున్నాయి. ఈ నెల 22 నుండి 30 వరకు కేరళ లోని కార్పొరేషన్ స్టేడియం త్రిశూర్ లో ఈ లీగ్ కొనసాగుతుంది. సావిత్రి ఆడుతున్న టీమ్ గ్రూప్ దీ లో ఉంది. కుటుంబ ప్రతిఫలం: ఎంపిక వార్త తెలిసిన వెంటనే చాలా సంతోషంతో ఉన్నారు, జంపాపురంలో గ్రామస్తులు ఈ విషయం తెలుసుకొని అభినందించారు. తండ్రి బస్సప్ప , తల్లి శారదమ్మ కష్ట ఫలలే సావిత్రి కి గెలుపు మెట్టు అయ్యింది. తండ్రి ముందు ఆడ పిల్లలకు చదువు ఆటలు ఎందుకు అన్నా మాటలే ఇప్పుడు, మూగబోయేల, పట్టుదలతో ఈ స్థాయికి వెళ్ళడానికి గమనార్హం, సవాళ్లు మరియు విజయాలు: ప్రతిభావికాసం సవిత్రి యాత్ర సులభం కాదు. గ్రామంలో అమ్మాయిలు స్పోర్ట్స్ ఆడకూడదనే మనస్తత్వం, డబ్బు లేకపోవటం, హైదరాబాద్‌లో ఒంటరిగా ఉండటం అన్నీ సవాళ్లు. కానీ, కుటుంబ సపోర్ట్‌తో దాటింది. ఇలాంటి విజయాలతో ముందుకు సాగాలి,గ్రామీణ యువతకు స్ఫూర్తి సావిత్రి విజయం, ఇలాంటి మట్టిలో మాణిక్యాలు గ్రామంలో చాల మంది ఉన్నారు, అలాంటి వారిని తల్లిదండ్రులు ప్రోత్సహించాలి.

# టీచర్ గుండెపోటు తో మృతి

**కోసిగి, మార్చి 23 (పల్లెవెలుగు):**

మండల కేంద్రంలోని మౌంట్ కార్మెల్ హై స్కూల్‌లో ప్రైవేట్ టీచర్‌గా పనిచేస్తున్న మాణిక్యమ్మ (36) ఆదివారం రాత్రి గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. ఆమె మరణం కుటుంబ సభ్యులతో పాటు, స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు మరియు సహచర ఉపాధ్యాయులలో తీవ్ర విషాదాన్ని నింపింది. మాణిక్యమ్మ 2004-2005 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థిని. సోమవారం ఉదయం ఆమె భౌతిక కాయానికి



2024-2005 పదో తరగతి పూర్వపు విద్యార్థులు మరియు ఆమె పాత స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై, పూలమాలలు వేసి శ్రద్ధాంజలి



ఘటించారు. ఆమె కుటుంబానికి అండగా నిలిచేందుకు, ఆమె స్నేహితులు మట్టి ఖర్చుల నిమిత్తం ₹,000 ఆర్థిక సహాయాన్ని భర్తకు అందించారు. మాణిక్యమ్మకు భర్త మరియు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆమె మృతి పట్ల స్నేహితులు,పాఠశాల



యాజమాన్యం సంతాపం వ్యక్తం చేస్తూ, ఆమె కుటుంబానికి సానుభూతి తెలిపింది. నివాళులర్పించిన వారిలో స్నేహితులు బి. హనుమేష్, పోతుల మధు, షబ్బీర్, వెంకటేష్, కోసిగయ్య, షాహిద్ అలీ, ఉరుకుందు, నరేంద్ర, నాగరాజు, ఆది తదితరులు ఉన్నారు.

# ప్రపంచానికి ప్రమాదంగా సామ్రాజ్యవాదం : సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు రమాదేవి



భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్‌కు నివాళి

మార్చి 23 (పల్లెవెలుగు):

సామ్రాజ్యవాదం ప్రపంచదేశాలపై యుద్ధాలకు దిగుతూ సామాన్య ప్రజలను చంపుతూ ప్రమాదకరంగా మారిందని, స్వాతంత్ర్య పోరాటవీరులు భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ స్ఫూర్తితో దానికి వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. తొలుత విప్లవవీరుల చిత్రపటాలకు రమాదేవి, వైవి తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం ఆఫీసు కార్యదర్శి జె.జయరాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రమాదేవి మాట్లాడారు. సోషలిస్టు సమాజం అయితేనే ప్రజలకు స్వేచ్ఛ సమానత్వం ఉంటుందని భగత్‌సింగ్ నమ్మారని అన్నారు. బ్రిటీష్‌వారికి వ్యతిరేకంగా చిన్న వయస్సులోనే స్వాతంత్ర్య పోరాటంలోకి దిగారని, సోషలిస్టు రిపబ్లికన్ ఆర్మీగా మార్చి యువతను చైతన్యం చేశారని తెలిపారు. ఆ క్రమంలోనే ఆనాటి జాతీయోద్యమ నాయకులు లాలలజపతిరారుమీద సాగిన దాడికి ప్రతీకారం తీర్చుకోవాలనుకున్నారని తెలిపారు. వ్యక్తులను చంపడం కాదని, బ్రిటీష్ ప్రభుత్వం పోయి స్వదేశీ పాలన రావాలని కోరుకున్నారని తెలిపారు. ప్రస్తుతం సామ్రాజ్యవాదం ఇరాన్‌పై దాడి చేయడం ద్వారా ప్రపంచ పెత్తనాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తోందని తెలిపారు. దీని ప్రభావం భారతదేశంపై అనేక రూపాల్లో ఉందని తెలిపారు. యుద్ధాలు పోవాలంటే సామ్రాజ్యవాదం పోవాలని, సమూలంగా మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రస్తుతం హిందూత్వం పేరిట విద్వేషాలను రెచ్చగొడుతున్నారని, వాటిని కూడా ఎదుర్కోవాలన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ �డ. 24 సంవత్సరాల చిన్నవయస్సులో బ్రిటీషర్లకు వ్యతిరేకంగా పోరాడుతూ ఉరితీయబడ్డారని అన్నారు. ఆయన నిరంతరం అధ్యయనం చేసేవారని, ప్రపంచ పరిణామాలు మన దేశంపై ఎలా ఉంటుందో అధ్యయనం చేసేవారన్నారు. సోషలిస్టు భావజాలాన్ని నిరంతరం పరిశీలించారని, అయితే నేటి పాలకులు సోషలిస్టు అనే పదాన్నే రద్దు చేయాలని చూస్తున్నారని, పైగా ఆయనకు పోటీగా వీరసావర్కర్‌ను ముందుకు తీసుకొస్తున్నారని తెలిపారు. బ్రిటీష్‌వారికి లంగిపోయిన వీరసావర్కర్ యువత బ్రిటీషు వారికి వ్యతిరేకంగా పోరాడకుండా చూస్తానని లేఖరు రాశారని, అటువంటి వ్యక్తిని భగత్‌సింగ్‌తో పోలిక పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. నేటి పాలకవర్గాలు ప్రజలను పట్టించుకోకుండా, యువతను పక్కదారి పట్టించేందుకు నిర్వీర్యం చేసేందుకు మద్యం, మాదకద్రవ్యాలు, గంజాయి వంటివాటిని ముందుకు తెస్తున్నాయని తెలిపారు. పైకిమాత్రం మాదకద్రవ్యాలను ఎదుర్కొనేందుకు కృషి చేస్తున్నామని ప్రచారం చేస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు, ఎ.అశోక్, యు.వి.రామరాజు, బి.ఆర్.తులసీరావు తదితరులు పాల్గన్నారు. అంతకుముందు ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్, నాయకులు జగన్, హనీఫ్ తదితరులు విప్లవ గేయాలు ఆలపించారు.

# కలెక్టరేట్ ల ముందు టిపిటిఎఫ్ నిర్వహించే నిరసన ప్రదర్శనలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలి



తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపు.

కేసముద్రం, మార్చి 23 (పల్లెవెలుగు):

రాష్ట్ర టిపిటిఎఫ్ పిలుపు మేరకు మార్చి 24న అన్ని జిల్లా కలెక్టరేట్ల ముందు నిర్వహించబోయే నిరసన కార్యక్రమంలో కథన రంగాన్ని తలపించేలా, ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ మార్చి 24న నిర్వహించబోయే నిరసన కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమిషన్ స్పష్టంగా విద్యాశాఖకు కనీసం 18 శాతం నిధులు కేటాయించాలని సూచించినప్పటికీ, ప్రభుత్వం ఆ సూచనలను పూర్తిగా పెడ చెవిన పెట్టి, కేవలం 8.24 శాతం మాత్రమే బడ్జెట్ కేటాయించడం విద్యా రంగంపై నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా జులై 2023 నుంచి పెండింగ్‌లో ఉన్న 5 డీఏలను, పీఆర్‌సీని అమలు చేయాలని, మోడల్ స్కూల్, కస్తూర్బా విద్యాలయాల ఉపాధ్యాయులకు ఆరోగ్య పథకం వర్తింపచేయాలనీ, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పథకం అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు కూడా సమయం వచ్చినప్పుడు తమ సత్తా చాటాలని, సంఘం ఇచ్చిన పిలుపుకు తక్షణమే స్పందించి అందరూ విధిగా నిరసన కార్యక్రమంలో పాలు పంచుకోవాలని, తద్వారా ప్రభుత్వానికి ఉపాధ్యాయుల సంఘటిత బలాన్ని చూపించి సమస్యల పరిష్కారాన్ని కోరాలన్నారు. మన ఐక్యతే మన బలమని మనం బలంగా ఉంటేనే ప్రభుత్వాలు మన సమస్యలు పరిష్కరిస్తాయనే విషయాన్ని ఎప్పుడూ మరవరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీసం నర్సయ్య, అప్పాల నాగరాజు, వెలమాల భాస్కర్ లు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

**మద్దతు ధరకు కొనుగోలు చేయాలి**

**ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు**

**కలెక్టరేట్ వద్ద మొక్కజొన్న రైతుల ధర్నా**

విజయనగరంకోట : పల్లె వెలుగు మార్చి 23



జిల్లాలో మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపుసూర్యనారాయణ డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధర ఇవ్వాలని కోరారు. రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యాన సోమవారం కలెక్టరేట్ వద్ద రైతులు మొక్కజొన్న పొత్తులను పట్టుకొని ధర్నా చేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ మొక్క జొన్న పంటను ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని రెండు మూడు పర్యాలు ఎరువులు, మందులు వేసి పండించినా మద్దతు ధరకు కొనేనాదుడే లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.2400కు దళారులు కొనడం లేదని, అరువైతే ఒకలా, రొక్కమైతే ఒకలా రూ.1700 లోపే కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం కొనుగోలు బాధ్యత నుంచి తప్పుకంటే దళారులు ఇష్టారాజ్యంగా అక్రమాలకు పాల్పడుతున్నారని, దీనివల్ల రైతులు ఎకరా మొక్క జొన్నపంట వద్ద రూ.24వేలు వరకు నష్టపోతున్నారని తెలిపారు. ఇదేనా కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ఇస్తున్న ప్రాధాన్యత అని ప్రశ్నించారు. రైతులకు అండగా ఉంటామని చెప్పిన వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు కనీసం ఒక్క కొనుగోలు కేంద్రమైనా ఏర్పాటు చేశారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు కొనుగోలు చేయకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ధర్నాకు మద్దతు తెలిపిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో రైతులు అకాల వర్షాల వల్ల చాలా వరకు పంటలు నష్ట పోయారని, వెంటనే ప్రభుత్వం వ్యవసాయ అధికారులతో అంచనా వేయించి నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. అదేవిధంగా ఇటీవల భారత్–అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంలో ప్రధానమంత్రి మోడీ ట్రంప్‌కు లొంగిపోయి అమెరికా దిగుమతులపై పూర్తిగా సుంకాలు ఎత్తివేసే ఒప్పందం చేసుకోవడం వల్ల అమెరికా నుంచి మొక్కజొన్న దిగుమతి అయ్యి మన దేశంలో మొక్కజొన్న పండిస్తున్న 120 లక్షల మంది రైతులు మరింత ధర తగ్గి నష్టపోతారని అన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కార్యదర్శి బుద్ధరాజు రాంబాబు మాట్లాడుతూ జిల్లాలో సాగు విస్తీర్ణం ఎక్కువ గల ప్రాంతాలు వారీగా కొనుగోలు కేంద్రాలు పెట్టి మొక్కజొన్నను మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. ఇటీవల ఈదురుగాలులు అకాల వర్షానికి నష్టపోయిన పంటకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి సింగిరెడ్డి గోపాలం, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాకోటి రాములు, మొక్కజొన్న రైతు సంఘం నాయకులు పి. శివరామరాజు, బాలి హరిచంద్ర, టమరాపు పైడిపినాయుడు, రైతులు పాల్గొన్నారు.

# క్షయ నిర్మూలనకు వందరోజుల కార్యక్రమం



మార్చి 23 (పల్లెవెలుగు):

జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన క్షయ వందరోజుల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు షతీఎంహెఒ డాక్టర్ జీవనరాణి తెలిపారు. ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు సోమవారం తమ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్షయను పూర్తిగా నిర్మూలించేందుకు ముందస్తు గుర్తింపు, సమయానికి చికిత్స, పర్యవేక్షణ చాలా ముఖ్యమని చెప్పారు. 'క్షయ వందరోజుల కార్యక్రమం'లో భాగంగా జిల్లాలో అనుమానిత రోగులను గుర్తించి, వారికి తక్షణ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం మార్చి 24 నుంచి వంద రోజుల కార్యక్రమం నిర్వహిస్తా మన్నారు. జిల్లాలో 2019 నుంచి 98,735 పరీక్షలు చేయగా 1289 పాజిటివ్ కేసులు వచ్చాయని, వాటిని తగ్గించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ఇంతవరకు కొన్ని గ్రామాలలో పూర్తిగా క్షయ లేదని కేంద్రం నిర్ధారించిందని చెప్పారు. రెండు వారాలకు మించి దగ్గు, రెండు వారాలకు మించి జ్వరం, ఆకలి మందగించడం,బరువు తగ్గడం, చాతిలో నొప్పి, అలసట, కపంలో రక్తం పడటం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది మొదలగు లక్షణాలు గుర్తించిన వెంటనే దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. వందరోజుల కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి వచ్చే అవకాశం ఉన్న వారిని ముందుగానే గుర్తించి పరీక్షలు చేసి క్షయ ఉన్నట్లయితే మందులు అందజేస్తామన్నారు. డయాబెటిక్, హెచ్ఐవి ఉన్నవారికి వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వారిని గుర్తిస్తామన్నారు. క్షయ రోగులకు ప్రభుత్వం ఉచితంగా మందులు, పోషకాహార సహాయం అందిస్తున్నదని, చికిత్సను మధ్యలో ఆపకుండా పూర్తి చేయడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ రాణి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రాష్ట్ర స్థాయి టెన్నిస్ టోర్నమెంట్



మార్చి 23 (పల్లెవెలుగు):

రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యాన స్థానిక విజ్జీ స్టేడియంలో రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి 'శాప్‌లీగ్' టెన్నిస్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. రాష్ట్రంలోని 26 జిల్లాలనుండి సుమారు 40మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. తుది పోరులో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన టోర్నమెంట్ ముగింపు వేడుకలలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ చేతులమీదుగా ట్రీఫీలు, మెడల్స్ అందజేసి క్రీడాకారులను అభినందించారు. టెన్నిస్ క్రీడలలో ప్రతిభ చాటిన విజయ నగరానికి చెందిన బి.మహేశ్వర రావు మెన్స్ టెన్నిస్ సింగిల్స్ విజేతగా నిలిచారు. టి.రామారావు, ఎ.సుందర్శనరాజు మెన్స్ టెన్నిస్ డబుల్స్ విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తుం దని, ప్రతి నెలా శాప్ లీగ్స్ పేరిట క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు. టెన్నిస్ సింగల్స్ రన్నర్ గా జి.ప్రభజనరెడ్డి (నంద్యాల), మూడో స్థానంలో పి.రామకృష్ణారావు (కాకినాడ) నిలిచారు. మెన్స్ టెన్నిస్ డబుల్స్ రనర్స్‌గా ఎంవిఎల్ఎన్ రాజు, కె.రమేష్ (విశాఖపట్నం), మూడో స్థానంలో ఎన్.రాము, ఆర్.రవి కుమార్ (మన్యం పార్వతీపురం) నిలిచారు. శాప్ క్రీడలకు సమన్వయంతో నిర్వహిం చడంలో సహకరించిన సమాచార, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖాల అధికారులకు కలెక్టర్ ట్రోఫీలు అందజేశారు. టెన్నిస్ టోర్నమెంటులో శాప్ లీగ్ మస్కట్ అందరినీ ఆకర్షించింది. కార్యక్రమంలో జెసి సేతు మాధవన్, డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు, డిఎస్‌డిఒ ఎస్. వెంకటేశ్వర రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు

మంగళవారం 24/03/2026

# నాగర్ కర్నూల్ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ హెచ్చరిక





**నాగర్ కర్నూల్ ప్రతినిధి మార్చి 23. (పల్లె వెలుగు):**

ఎక్కడైనా అనధికార తవ్వకాలు జరిగినా ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టంనిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జిల్లా ఐడిఓసీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహణ సమావేశంలో జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, అదనపు కలెక్టర్లు పాల్గొన్నారు ఇసుక బుకింగ్ పూర్తిగా “మన ఇసుక వాహనం” యాప్ ద్వారానే జరగాలని ఆదేశంఆఫ్‌లైన్ బుకింగ్ పూర్తిగా నిషేధం జిల్లాలోని 15 ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక తరలింపు పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే నెంబర్ ప్లేట్ లేకుండా ఇసుక తరలించే వాహనాలపై ప్రత్యేక నిఘా నెంబర్ ప్లేట్ లేని వాహనాలను తక్షణమే సీజ్ చేసి చట్టపరమైన చర్యలు చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు కఠినతరం చేయాలని ఆదేశం రాత్రివేళల్లో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి అక్రమ రవాణాపై అడ్డుకట్ట పోలీస్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచనలు అన్ని ఇసుక రీచ్‌ల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు అవసరమైతే డ్రోన్ల ద్వారా పర్యవేక్షణ చేపట్టనున్నట్లు కలెక్టర్ వెల్లడి అక్రమ ఇసుక డంపులను గుర్తించి చట్టబద్ధంగా తరలించాలని ఆదేశాలు అక్రమ రవాణా, డంపులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక సరఫరా నిరంతరంగా కొనసాగించాలని ఆదేశం ప్రజలకు పారదర్శకంగా, సులభంగా ఇసుక అందుబాటులో ఉంచే చర్యలు అభివృద్ధి పనులు, సాగునీటి ప్రాజెక్టులకు ఇసుక సరఫరాలో అంతరాయం లేకుండా ప్రణాళికలు ప్రభుత్వ అవసరాలకు ప్రత్యేక ఇసుక రీచ్ గుర్తించాలని మైనింగ్ అధికారులకు ఆదేశంజిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్: అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు తప్పవు రాత్రిపూట ఇసుక తరలింపును పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లేకుండా ఇసుక తరలించే వాహనాలపై కఠిన నిఘా తహసీల్దార్లు, పోలీసులు కలిసి అక్రమ తవ్వకాలపై గట్టి చర్యలు తీసుకోవాలని సూచన....

# మొక్కజొన్న రైతుల పట్ల కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి

**కనపడని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు**

**అమలు జరిగిని మద్దతు ధరలు**

**రైతులను దోచుకుంటున్న మధ్య దళారులు**

**సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్**

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 23 పల్లె వెలుగు**



మొక్కజొన్న రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ విమర్శించారు. ఆళ్లగడ్డ పట్టణంలో జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి టి .రమేష్ కుమార్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటను రైతులు సాగు చేశారని, ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అమలు జరగక, తక్కువ ధరకు అమ్ముకొని మధ్య దళారుల చేతుల్లో రైతులు మోసపోతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రుద్రవరం, ఆళ్లగడ్డ మండలంలోని కొన్ని గ్రామాల్లో రైతులతో కలిసి మాట్లాడినామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్వింటాలకు 2400 రూపాయలు మద్దతు ధర ప్రకటించడం తప్ప, ఆచరణలో మన రాష్ట్రంలో మద్దతు ధర చట్టాన్ని అమలు చేయడంలో రెండు ప్రభుత్వాలు కూడా విఫలం అయ్యాయన్నారు. . పక్కన ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వమే జోక్యం చేసుకొని రైతుల వద్ద మొత్తం మొక్కజొన్నలను కొనుగోలు చేసిందన్నారు. మన రాష్ట్రంలో కేవలం 1600 రూపాయలకు మాత్రమే మధ్య దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. గడిచిన ఖరీఫ్ సీజన్ నుంచి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ప్రచార ఆర్భాటాలు చేయడం తప్ప రాష్ట్రంలో ఏ ఒక్క చోట కొనుగోలు కేంద్రం పెట్టలేదన్నారు. ఓట్ల అవసరాల కోసం రైతుల గురించి గొప్పగా చెప్పుకోవడం తప్ప ఆచరణలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా, మధ్య దళారులు ఇష్టం వచ్చినట్టు రైతులను దోచుకోవడానికి ప్రభుత్వాలు అవకాశం కలిపిస్తున్నాయన్నారు. ఒక ఎకరాకు 40వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టి ఖరీఫ్ సీజన్లో ఎకరాకు 15 నుండి 20 క్వింటాళ్ల మాత్రమే దిగుబడి వచ్చి తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోతే, ప్రస్తుతం రబీలో దిగుబడిలో ఎకరాకు 30 క్వింటాళ్ల వరకు పెరిగిన కూడా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం మూలంగా కేవలం 1600 కు మాత్రమే అమ్ముకొని నష్టపోతున్నారు. ఇష్టానుసారం విత్తనాలు, ఎరువులు పురుగు మందుల ధరలు పెంచే ప్రభుత్వాలు, సకాలంలో కొనుగోలు ఎందుకు పెట్టడం లేదో ప్రభుత్వాలు సమాధానం చెప్పాలని అన్నారు. ప్రభుత్వాలే మధ్య దళారులతో కుమ్మక్కయి రైతుని దోచుకునుటకు అవకాశం కల్పిస్తుందని అనుమానాలు కలుగుచున్నాయి అని అన్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధు లు ముఖ్య మంత్రి తో మాట్లాడి ఎందుకు కొనుగోలు కేంద్రాలు పెట్టించడం లేదో రైతులకు సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి వెంటనే జిల్లాలో అన్ని మండలాలలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరలు అమలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. మన దేశంలోనే మద్దతు ధరలు లేక నష్టపోతుంటే గోరుచుట్టుపై రోకలి పోటు అన్న చందంగా మోడీ అమెరికాతో ఒప్పందాలు చేసుకుని మొక్కజొన్నలు, పత్తి, సోయాబీన్, పండ్లు, పాలు మొదలగు ఉత్పత్తులు దిగుమతి చేసుకొని దేశ రైతులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారన్నారు. కావున రైతులందరూ మన దేశానికి నష్టం కలిగించే ఒప్పందాలను రద్దు చేయాలని ,అందుకు రైతులందరూ కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి.రామచంద్రుడు, రైతు సంఘం నాయకులు జి. శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వినతుల పరిష్కారం వేగవంతం : కలెక్టర్

**విజయనగరంకోట/టౌన్ : పల్లె వెలుగు మార్చి 23**

కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ‘రెవెన్యూ క్లినిక్’ కార్యక్రమాలకు 202 వినతులు వచ్చాయి. జిల్లా నలుమూలల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలపై వినతి పత్రాలు, ఫిర్యాదులు అందజేసారు. వినతుల్లో అత్యధికంగా 93 రెవెన్యూ శాఖవే ఉన్నాయి. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ వినతుల పరిష్కారంలో వేగంవంతంగా పనిచేయాలని, పెండింగు వినతులను పరిష్కరించిన వెంటనే డిస్పోజ్ చేయాలని ఆదేశించారు. 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అందిన కాల్స్ పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో జెసి సేతు మాధవన్, డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు, జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ.మురళి, కళావతి, విజయనగరం, చీపురుపలి, బొబ్బిలి ఆర్‌డిఒలు పలుశాఖల అధికారులు పాల్గొన్నారు. గాయపడిన ఎండిఎం కార్మిలను ఆదుకోవాలి. నగరంలోని విటి అగ్రహారం జెడ్‌పి హైస్కూల్‌లో వంట చేస్తుండగా వేడి చారు కాలు మీద పడి గాయపడిన మధ్యాహ్న భోజన కార్మికులు ముత్యాలమ్మ, రమణమ్మలను ఆదుకోవాలని ఎండిఎం కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సుధారాణి అధికారులను కోరారు.సోమవారం కలెక్టర్



రాంసుందర్‌రెడ్డికి, డిఇఒ కార్యాలయం ఎడి శ్రీరామ్మూర్తికి వినతి అందజేశారు. మెరుగైన వైద్యం అందించే విధంగా చూడాలని కోరారు.

# అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం

**టీడీపీ మండల నాయకులు**

**ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి 20,000**

**మండల అధ్యక్షుడు కాసిం వలి**





**నందవరం పల్లె వెలుగు మార్చి 23 మనం**

నందవరం మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్నదాత సుఖీభవ కార్యక్రమం నిర్వహించారు మండలం పరిధిలోని నందవరం మాచాపురం గ్రామంలో రైతన్నా –మీకోసం మరియు పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం మూడవ విడత నిధులు రైతుల ఖాతాల్లో కూటం ప్రభుత్వం జమ చేయడానికి పరిష్కరించుకొని ఇంటింటి కార్యక్రమాన్ని సోమవారం మాచాపురం నందవరం గ్రామంలో ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర్రెడ్డి ఆదేశాల మేరకు అన్నదాత సుఖీభవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ ఖాసిం వలి జిల్లా మాజీ జెడ్పిటిసి పుష్పవతమ్మ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. రైతులకు ఆర్థికంగా అండగా నిలవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం కలిసి పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో నిధులను జమ చేయడం జరిగిందన్నారు. రైతు సంక్షేమమే దేశాభివృద్ధికి బాట వేస్తుందని రైతులు బలంగా ఉంటేనే ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. 2025–26 సంవత్సరానికి గాను రాష్ట్ర వ్యాప్తంగా 8985 కోట్ల రూపాయలను సుమారు 46 లక్షల రైతులకు మూడు విడతలుగా అందిచడం జరిగిందన్నారు. రైతన్నా మీకోసం ద్వారా కూటమి ప్రభుత్వం పంచ సూత్రాలతో రైతులకు ఉపయోగపడేలా ముందుకెళ్తుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తూ సంక్షేమాన్ని అందిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రజాప్రతినిధులు, ,ప్రభుత్వ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, టీడీపీ నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# రెండు దశల్లో జనగణన : కలెక్టర్

**విజయనగరంకోట :పల్లె వెలుగు మార్చి 23**



జనాభా లెక్కలు రెండు దశలలో జరుగుతాయని, మొదటి దశలో బ్లాకుల వారీగా గృహాల లెక్కింపు, రెండోదశలో జనాభా లెక్కింపు జరుగుతాయని కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి తెలిపారు. జనాభా గణన వచ్చే ఏడాదిలో జరుగుతుందని అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఎన్నికల కంట్రోల్ రూమ్‌లో సిపిఒ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి శిక్షణ నిర్వహించారు. గతం లో జనాభా లెక్కింపు కార్యక్రమం మాన్యువల్ గా జరిగేదని, ఈసారి అంతా ఎలక్ట్రానిక్ విధానంలోనే జరుగుతుందని అన్నారు. నిబంధనలను, పద్ధతులను పాటిస్తూ తప్పులు జరగకుండా చేపట్టాలని తెలిపారు. సిపిఒ బాలాజీ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది 8వ జనాభా లెక్కింపు కార్యక్రమమని తెలిపారు. డిఆర్ఒ సిహెచ్ సత్తిబాబు, డిగ్రీ కాలేజీ లెక్చరర్ టిఒటి డాక్టర్ వి.రాఘవస్వామి, మున్సిపల్, మండల స్థాయి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వినతుల పరిష్కారం వేగవంతం :కలెక్టర్

**విజయనగరంకోట/టౌన్ :**



కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక, ‘రెవెన్యూ క్లినిక్’ కార్యక్రమాలకు 202 వినతులు వచ్చాయి. జిల్లా నలుమూలల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్కలపై వినతి పత్రాలు, ఫిర్యాదులు అందజేసారు. వినతుల్లో అత్యధికంగా 93 రెవెన్యూ శాఖవే ఉన్నాయి. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ వినతుల పరిష్కారంలో వేగంవంతంగా పనిచేయాలని, పెండింగు వినతులను పరిష్కరించిన వెంటనే డిస్పోజ్ చేయాలని ఆదేశించారు. 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అందిన కాల్స్ పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో జెసి సేతు మాధవన్, డిఆర్ఒ సిహెచ్.సత్తిబాబు, జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ.మురళి, కళావతి, విజయనగరం, చీపురుపలి, బొబ్బిలి ఆర్‌డిఒలు పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.ధర తగ్గి నష్టపోతారని అన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కార్యదర్శి బుద్ధరాజు రాంబాబు మాట్లాడుతూ జిల్లాలో సాగు విస్తీర్ణం ఎక్కువ గల ప్రాంతాలు వారీగా కొనుగోలు కేంద్రాలు పెట్టి మొక్కజొన్నను మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com